ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి
[సచిత్ర వార పత్రిక]

మీకుటుంబానికి తప్పక చందాచేయించుకోండి
వారం వారం చక్కని చదువండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 121

విజయవాడ, నవంబరు 2, 1975 ఆదివారం

ఉదయం

6 పేజీలు
25 పైసలు

★★★ Telephones : 74212, 74343

68 సంవత్సరాలుగా పేర ప్రఖ్యాతి గాంచిన
నారసింహాలేహ్యం (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
పొలాంమిత్రీ, సర్వదాపిత్రీ, రక్తవర్ధకము, బంగారుపుష్ప మొ॥ అనేక పుష్ప సమాయోగము. అన్ని విధములైన బలహీనతలందు వాడగల్గిన పదార్థము. మిక్కిలి బలము కలిగించుటలో అద్భుతమైనది.
220 గ్రా॥ డబ్బా రు.6–75. పోస్టేజీ అదనము
పి.శివ.ఏ.అండ్ కో. పెరిదేపి, ప్రకాశం జిల్లా
పెద్ద వ్యాపారము, వైద్య సలహా ఉచితము. ఏజన్సీలు ఇవ్వబడును

"గ్రామసీమల అభివృద్ధికి పంచాయతీరాజ్ విధానమే శరణ్యం"

రజతోత్సవాలసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విస్పష్ట ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— పన దేశంలోని గ్రామసీమలు సత్వరాభివృద్ధి సాధించడానికి పంచాయతీరాజ్య విధానం తప్ప మార్గాంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

నేటి సాయంత్రం రవీంద్ర భారతిలో పంచాయతీ రాజ్ రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విస్పష్ట ప్రకటన చేశారు.

ఈ వ్యవస్థ వని చేస్తున్న తీరులో కొన్ని లోపాలున్న మాట నిజమేనని. అయితే వీటిని తొలగించుకొనాలి కాని ఈ వ్యవస్థను రద్దు చేయాలనడం దానికి పరిష్కారం కాజాలదని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ఈ రజతోత్సవ సభకు పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

సుదీర్ఘకాలం పాటు పంచాయతీరాజ్ వ్యవస్థతో సన్నిహిత సంబంధం వున్న వ్యక్తిగా ఈ వ్యవస్థను రద్దుచేయడానికి తాను అంగీకరించజాలనని. దేశంలో ప్రజాస్వామ్య విధానానికి ఈ వ్యవస్థ చక్కటి ప్రాతినిధికను సృష్టిస్తున్నది. కావడమే దానికి కారణమని ఆయన అన్నారు. అంతేగాక దేశంలో నూతన నాయకత్వం అభివృద్ధి కావడానికి ఈ వ్యవస్థ చక్కటి శిక్షణాక్షేత్రంగా ఉన్నదని కూడా ఆయన అన్నారు.

దేశంలో, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో పనం సాధించిన అభివృద్ధికి పంచాయతీ రాజ్య కార్యక్రమాలు కృషి మాత్రమే ప్రధానంగా కారణమని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

అసదికారుల పాత్ర

అభివృద్ధి కార్యక్రమాలు చక్కగా కొనసాగడం, పంచాయతీరాజ్ వ్యవస్థ విజయవంతంకావడం అన్నది ఈ వ్యవస్థకు నాయకత్వంవహిస్తున్న అసదికారులపై ఆధారపడి వున్నదని కూడా ఆయన వివరించారు.

"అనేక కారణాలవల్ల 1964 నుంచి ఈ వ్యవస్థలో నష్టత ఏర్పడినమాట నిజమే. అప్పటినుంచి ప్రభుత్వం కూడా ఈ వ్యవస్థ విషయంలో తగ్గుదలను కన్పరచలేదు. పైగా అవసరమైన మేరకు నిధులను లభ్యం చేయకపోవడం ద్వారా దీనిని ఉపేక్షించడం కూడా జరిగింది. దీనికితోడు ఈ సంస్థలలో రాజకీయాల ప్రాబల్యం కూడా హెచ్చింది. కొందరు కార్యకర్తలు తాము చేయదగిన పని ఏదీ లేదన్నట్టు తీర్థాలను బదిరిచేయడం పైనే తమ దృష్టిని కేంద్రీకరించారు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలలోని కార్య

(మిగతా 4 వ పేజీలో)

"తజారు వెళ్ళి ఓ కిలో పులిపాయలు పట్టుకురా!"
"కిలోల లెక్కన అమ్మరు. పుల్లి పాయలు పండల లెక్కనే!"

న్యూఢిల్లీలో జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ప్రసంగిస్తున్న కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రామ్‌ఫాల్

అత్త, మామలుగా శ్రీచల్లా, శ్రీజలగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు మామ, అత్తల పాత్రలు ధరించారు.

పట్టణాభివృద్ధి సంస్థ అవిష్కరణ సందర్భంగా బర్కిలీహాల్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి, మునిసిపల్ వ్యవహారాల మంత్రి మధ్య జరిగిన సరసోక్తులలో ఈ విషయం వ్యక్తమైంది.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ, ఈ సంస్థ అవతరణతో నాకు ఒక కొత్త కోడలు వచ్చింది అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వైపు చూస్తూ అన్నారు.

ఇతర ప్రాంతాలలో జరిగిన అనుభవం దృష్ట్యా, మునిసిపల్ శాఖ, గృహ నిర్మాణ సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థల మధ్య పోట్లాటలు తెచ్చుకొనవద్దని, తమ సంస్థల నిర్వహణాధికారులను శ్రీ సుబ్బారాయుడు హితవు చెబుతుండగా, ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని, అత్తగారు మీరు తగాదాలు రాకుండా చూడండని సరసంగా అన్నారు. వారి మేనమామగారిగా, తగినంత డబ్బు తనకు అందజేస్తే, విరోధాలు రాకుండా సర్దుతానని శ్రీ సుబ్బారాయుడు వివరించినట్లు, సభంతా గొల్లున నవ్వింది.

లక్ష రూపాయల విలువైన రైల్వేసామగ్రి పట్టివేత

సికిందరాబాద్‌లో పాతఇనుము అమ్మే షాపులపై పోలీసులు జరిపిన దాడులలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— సికిందరాబాద్‌లోని నల్లబండ ప్రాంతంలో రెండు రద్దు ఇనుము అమ్మే డిపోలనుంచి అధికారులు గత రెండు రోజులలో లక్ష రూపాయలకు విలువైన, ఆధునికమైన, విలువైన రైల్వే సామగ్రిని పట్టుకున్నారు.

సికిందరాబాద్ మార్కెట్ పోలీసులు గత నెల 30 31 తేదీలలో రెండు డిపోలపై ఆకస్మికంగా దాడిచేసి, అక్రమంగా నిల్వఉంచిన రైల్వే అస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇవి ఎంతో ఖరీదైనవి, అరుదుగా లభించేవి.

పోలీసులు దాడిచేసిన రెండు డిపోలలో ఒకటి ఇటీవల మీసా క్రింద అరెస్టయి, తర్వాత విడుదలైన రద్దు ఇనుము వ్యాపారిది.

స్వాధీనం చేసుకున్న రైల్వే సామగ్రి అంతా ఎవిక్షన్ చేయబడినది. వాటిలో కొన్ని కొత్తవని పోలీసులు చెప్పారు.

ఈ రైల్వే సామగ్రి వివిధ ప్రాంతాలనుంచి దొంగతనంచేసి తీసుకువచ్చినవని, డిపో యజమాని ఇంకా చట్ట వ్యతిరేక చర్యలు కొనసాగిస్తున్నాడని పోలీసులు విశ్వసిస్తున్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌వారు నవంబర్ ఒకటినుంచి బొంబాయి, బెల్గాంల మధ్య రోజువారీ సర్వీసును నడపనున్నట్టు హబ్లీ వార్త.

రాజధానిలో అక్రమ ఆక్రమణల తొలగింపుకు వీలుగా చట్టం

ప్రభుత్వానికి గవర్నరు శ్రీ ఓబుల్ రెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1 — అంతర నగరాలలోని వీధులలో, కాలిబాటలను మరుగ్రామణచేసి, వ్యాపారం చేసుకునే వారికి, తమను విస్థాపనాలను చేపట్టిన వారిని 24 గంటలలో తొలగించడానికి ఒక చట్టం తీసుకురావలసిందిగా రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఓబుల్ రెడ్డి నేడు ప్రభుత్వానికి సూచించారు.

ఆక్రమణ చేసిన వారికి నష్టపరిహారం లేకుండా చట్టం తీసుకువస్తే, వెంటనే సంతకం చేసేందుకు సిద్ధంగా వున్నానని, వాడు కోర్టుకు పోకుండా, రాజ్యాంగంలోని రాష్ట్రమీద పరిచ్ఛేదన క్రింద చట్టం చూపి దింపవచ్చునని గవర్నరు సూచించారు.

పట్టణాభివృద్ధి సంస్థ దిల్‌కుషా రోలోని పురానీ హవేలీలో ఏర్పాటు చేసిన "హైదరాబాద్ నాది, నేను, రేపు" ప్రదర్శనను గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్ నగరంలో పందల సంఖ్యలో మురికివాడలు ఏర్పడినవాటికి, స్థలాల దురాక్రమణలు, పరిశ్రమలు ఆవరణలకు మాత్రమే మున్సిపల్ కౌన్సిలు, మున్సిపల్ అధికారులు మొదలుకొని, చిన్న ఉద్యోగుల వరకు బాధ్యత వహించవలసి వుంటుందని అన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రతిపక్షాలతో కమిటీలు ఏర్పాటుచేసి వారి సలహాసహకారాలు తీసుకోవాలని శ్రీ రెడ్డి పట్టణాభివృద్ధి సంస్థను సూచించారు.

సభకు పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ పట్టణాభివృద్ధిలో ఈ తీరు విధానం ఒకటి లేకపోవడంవల్లనే, పట్టణాలు, అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగా విస్తరించాయని, కలకత్తావంటి పట్టణాలు ఆస్థితికి వచ్చాయని, దానిని పునర్నిర్మాణం చేయడానికి ఎన్నివందల కోట్ల రూపాయలు వెచ్చించినా సార్థకంకాదన్నది. ఆ పూర్వం లోనే బొంబాయిపట్టణం వుందనిఅన్నారు. హైదరాబాద్ నగరానికి అటువంటి దురవస్థ ఎట్టకుండా చూడవలసిన బాధ్యత పట్టణాభివృద్ధి సంస్థ తీసుకోవాలని అన్నారు.

హైదరాబాద్ నగరంలోని ప్రాచీన, చారిత్రాత్మక కట్టడాలను, పరిరక్షించేందుకు ఒక ఆర్ట్ కమిషన్‌ను నియమించే అవకాశం వుందని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

టౌన్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ వెంకట రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

దీపావళి ప్రత్యేక అనుబంధం

"ఆంధ్రజ్యోతి" 3–11–75 తేదీ సంచిక దీపావళి పర్వదిన సందర్భంగా ప్రత్యేకానుబంధంతో సహా 16 పేజీలతో వెలువడుతుంది. వెల: 40 పైసలు.

అత్యంత వైభవోపేతంగా రాష్ట్రావతరణోత్సవాలు

పోలీసులచే ఆక్రమణ తొలగింపు

హైదరాబాద్, నవంబరు 1— ఆంధ్రప్రదేశ్ ఆవతరణ 19వ వార్షికోత్సవం, పంచాయతీరాజ్ సంస్థల రజతోత్సవాల సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున వేడుకలు చేసుకున్నారు. పతాకవిష్కరణలు, లోకార్పణలు, అర్చనలు ఏర్పాటుచేయడంతోపాటు విద్యుద్దీపాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఎందుగా పండగ వాతావరణం ఏర్పడింది.

రాష్ట్ర రాజధానిలో లెజిస్లేచరు భవనంలోనూ ప్రభుత్వ భవనాలన్నింటిని గత రాత్రి నుంచి విద్యుద్దీపాలతో అలంకరించారు.

ప్రధాన మంత్రి కొత్త ఆర్థిక కార్యక్రమం ప్రాతిపదికగల, పంచాయతీరాజ్ సంస్థలు సాధించిన విజయాలతో కూడిన వివిధ వినాదాలలో, జంట నగరాలలోని అన్ని ప్రధాన వీధులలో పెద్ద ఆర్చీలను నిర్మించారు.

ఈనాటి కార్యక్రమాలలో ముఖ్యమైనది చరిత్రాత్మకమైన బర్కిలీహాలు వద్ద హైదరాబాద్ పట్టణ అభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేయడం.

ఇంగ్లీషు, ఉర్దూ పత్రికలతోసహా అన్ని స్థానిక వార్తాపత్రికలు ఈ సందర్భంగా అక్షరజీతంగా ప్రత్యేక సంచికలు వెలువరించాయి.

నగరశివార్లలో సెంట్రల్ పోలీసు లైన్స్‌కు సమీపంలో వున్న చిన్నగ్రామం అయిన కాశీనగర్‌లో, తిరిగి ప్రవేశపెట్టిన గ్రామాల దత్తత పథకం క్రింద పోలీసులు నేడు దత్తత చేసుకోవడంతో రాష్ట్రంలో దత్తు చేసుకున్న గ్రామాలలో మొదటిది అయింది.

ఈ పథకం క్రింద పోలీసుల సహకారంతో గ్రామస్థులు శ్రమదానం ద్వారా డ్రయినేజీ, రక్షిత మంచినీటి సదుపాయం, గ్రామం చుట్టుపట్ల పరిశుభ్రత కల్పన వంటి ప్రాథమిక మౌలికాంశాలను కల్పించడానికి కృషి చేస్తారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి సామూహిక కార్యక్రమాలలో పాల్గొనడంవల్ల పోలీసులు నేరస్తులను ఆరెసుచేయడానికే గాక, ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడానికి కూడా పున్నారన్న భావం ప్రజలలో కలుగుతుందనీ, తమ ప్రతిష్ఠ పెంచుకోడానికి కూడా వీలుకలుగుతుందన్నారు.

దేశం మొత్తంమీద కొత్తగా మరి 32 రైళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 1— దేశం మొత్తంమీద 32 కొత్త రైళ్ళకు ప్రవేశపెట్టడం జరిగింది. అలాగే 182 రైళ్ళ వేగాన్ని పెంచారు. ఈ వివరాలు నేటి నుంచి అమలులోనికి రానున్న కొత్త టైం టేబిళ్ళలో పేర్కొన్నారు.

వేగం పెంచిన 182 రైళ్ళలో 52 రైళ్ళు ఎక్స్‌ప్రెస్, మెయిల్ ట్రయిన్స్. ఈ కొత్త చేర్పులవల్ల రోజుకు 8069 కిలో మీటరేజి పెరుగుతుంది.

ఈ నెల 8, 9 తేదీలలో ఫాసిస్టు వ్యతిరేక రాష్ట్ర మహాసభ

హైదరాబాద్, నవంబరు 1— ఫాసిజానికి వ్యతిరేకంగా రాష్ట్ర మహాసభ నవంబరు 8, 9 తేదీలలో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ సభకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సభ సన్నాహాల కమిటీ చైర్మన్, రెవిన్యూ శాఖమంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న పత్రికలవారితో ముచ్చటిస్తూ, రెండు వేలమందికి పైగా ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా, సి. పి. ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పతి, కేంద్ర మంత్రులు శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి, శ్రీ కె. ఆర్. గణేశ్ ఈ మహాసభలో ప్రసంగిస్తారు.

హిందూస్తాన్ టైమ్స్ ఎడిటర్‌గా శ్రీ కరేకర్

న్యూఢిల్లీ, నవంబరు 1— "హిందూస్తాన్ టైమ్స్" పత్రిక సంపాదకుడుగా శ్రీ హరిశ్చంద్ర కరేకర్ నేడు పదవీ స్వీకారం చేశారు.

1963 లో ఆనందబజార్ పత్రికా సంస్థకు గౌరవాధ్యక్షుడుగా పనిచేశారు. ఈయన వయస్సు 37 సంవత్సరాలు.

దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, నవంబరు 1— దీపావళి పండుగ సందర్భంగా రోడ్లపైన, ప్రభుత్వ స్థలాలందు దాడులంటా పేలరిచేయడాన్ని నవంబరు 1వ తేదీనుంచి నాల్గవ తేదీవరకు నిషేధించినట్లు పోలీసు కమిషనర్ నిన్న ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ ఉత్తర్వు ఉల్లంఘించినవారిపై చర్య తీసుకుంటారు.

కర్నూలు జిల్లా గ్రామంలో ఒక వ్యక్తి హత్య

హైదరాబాదు, నవంబరు 1— గొర్రెల మందపేరువుకొనడంలో చెల్చినతగాదాలు లొమ్మిదిమంది కలసి ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటనకర్నూలుజిల్లాలోని నాగలదిన్నె గ్రామంలో మొన్న వారు మంత్రం జరిగినట్టు, పోలీసు ప్రధానకార్యాలయానికి అందజేసిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

లెవీ చెల్లించని రైతులపై కేసుల ఉపసంహరణ

హైదరాబాద్, నవంబరు 1— ధాన్యం ప్రొక్యూర్‌మెంటు ఉత్తర్వుల క్రింద లెవీ ధాన్యం చెల్లించని రైతులపై లోగడ పెట్టిన కేసులను ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులను పంపడం జరిగింది.

నవంబర్ 5వ తేదీన గవర్నర్ ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 1— రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఓబులరెడ్డి నవంబరు అయిదవ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్ళి, ఏడవ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

విద్యా వ్యవహారాలపై జాతీయ సదస్సు

హైదరాబాద్, నవంబరు 1— విద్యారంగ వ్యవహారాలపై ఇక్కడ జరుగనున్న జాతీయ సదస్సు డిసెంబరు ఒకటినుంచి మూడవ తేదీవరకు నాగార్జునసాగరు ఇంజనీరింగు కళాశాలలో జరుగుతుంది.

జంటనగరాల అభివృద్ధికి రానున్న అయిదేళ్లలో అయిదుకోట్ల కేటాయింపు

పట్టణాభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పథకం క్రింద జంటనగరాలను మంజూరుచేసిన పదికోట్ల రూపాయలలో అయిదుకోట్ల రూపాయల అయిదేళ్లలో పట్టణాభివృద్ధి సంస్థకు కేటాయించగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపారు.

ప్రస్తుతం 66 శాతరపు మైళ్ళ విస్తీర్ణంగల జంటనగరాలను అస్తవ్యస్తభావిలో ఉన్న పంచ శతరపు మైళ్ళ విస్తీర్ణం వరకు ప్రణాళికాబద్ధంగా, అందవంతంగా తీర్చిదిద్దడానికి ఏర్పడిన పట్టణాభివృద్ధి సంస్థకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్ నగరంలోని ప్రాచీన, చారిత్రాత్మక కట్టడాలను, పరిరక్షించేందుకు ఒక ఆర్ట్ కమిషన్‌ను నియమించే అవకాశం వుందని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

టౌన్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ వెంకట రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కింగ్‌కోఠి ఫతవాలను స్వాధీనం చేసుకొని పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగించాలని మూసీ నదిని ప్రస్తావిస్తూ మూసీ విషయమై అధ్యయనం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతోను సంప్రతించగలమని ముఖ్య మంత్రి హామీనిచ్చారు.

పట్టణాభివృద్ధి సంస్థ తమ కార్యకలాపాలను హైదరాబాద్ పట్టణం అభివృద్ధికి కృషిచేయడంలో దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వం ఛార్మినార్ వద్ద గృహనిర్మాణ సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థ తమ కొలాలని ఆయన సూచించారు.

సభాధ్యక్షులు శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ ఇప్పుడేమి వారికి సమతి పోషకత్వం కల్పించడానికి ప్రభుత్వం ఛార్మినారులను పంచిపెట్టే కార్యక్రమాన్ని పట్టణాభివృద్ధి సంస్థద్వారా జరిపించాలనిచూచిందనీ, అధికారులకు సభలో అప్రాంతంలో కొత్త మురికివాడలు తలెత్తి, కొత్త పథకాలు ఉత్పన్నం కాగూడదని హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలోని పథకాలలోగాని, ప్రయివేటు పరిశ్రమలలోగాని, ఇప్పటికే పరిశ్రమలకు లైసెన్సులు ఇవ్వడంలోగాని, ఆయా శాఖల పద్ధతులు లేకుండా చూడాలని, వాటికి అతీతంగా పట్టణాభివృద్ధి సంస్థ వుండాలని తమ్మటిపైన అధికారాలు ఇవ్వాలని శ్రీ సుబ్బారాయుడు సూచించారు.

పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి ప్రసంగిస్తూ తమ సంస్థకు ప్రజల సహకారం సహకారాలు అందించాలని విజ్ఞప్తిచేశారు.

సంస్థ సభ్యులు డిప్యూటీ స్పీకర్ శ్రీ పయ్యావుల కేశవులు, శ్రీ లక్ష్మీ నారాయణయాదవ్, శ్రీ వాగం కృష్ణారావులు ప్రసంగించారు.

సంస్థ డిప్యూటీ చైర్మన్ డాక్టరు వి. కె. దాదా తొలుత స్వాగతం చెబుతూ, పట్టణాన్ని పునః నిర్మించడం, పురపాలక సంఘం సరిహద్దులను పెంచవలసి కొత్త పట్టణాలను అభివృద్ధిచేయడం సంస్థ నిర్వర్తించవలసిన ప్రధాన కార్యక్రమమని అన్నారు.

ఈ సంస్థ పేదవారి కొరకు రోడ్ నిర్మాణం, మూసీ, నాలా, దృష్టిపెట్టి గృహనిర్మాణాల పథకం, పాలకొత్త కార్యక్రమాలు చేపట్టగలదని తెలియజేశారు. స్థూలంగా తమ సంస్థ అధ్యక్షురాలు చేపట్టిన కార్యక్రమాలపాలను శ్రీ దాదా వివరించారు.

ముఖ్యులకు కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ ఎస్. నరేంద్రబాబర్ వందన సమర్పణ చేశారు.

'తీర్పు'

1. మనుగడ మరచివాళ్ళంతా మెచ్చుకుంటున్న ప్రయోగమే పి.విశ్వేశ్వరరావు "తీర్పు"

2. ఉచిత విలువలు తెలుసుకోగలిగే ప్రతీవారి హృదయంలో చిరకాలం నిలిచిపోయే దృశ్య కావ్యము "తీర్పు"

3. పిల్లవాళ్ళను పిల్లలూ, నవ్వవాళ్ళను నవ్వించే మరో నవీనమైన విశ్వేశ్వరరావు చేసిన ప్రయోగమే "తీర్పు"

షోలాపూర్ - వాడీ మార్గంలో రైళ్ళ పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబరు 1— అధిక వర్షాల ఫలితంగా షోలాపూర్–వాడీ సెక్షన్‌లో బాగమ్మారీ–బరోటీ స్టేషన్ల మధ్య నున్న దెబ్బతిన్న రైలు మార్గాన్ని బాగు చేయడం జరిగిన ఫలితంగా నేటి ఉదయం నుంచి ఈ మార్గంలో రైళ్ళ రాకపోకలు మామూలుగా జరుగుతున్నట్టు రైల్వే అధికారులు పేర్కొనడం జరిగింది.

ఓమ్
యుగయుగాల సత్యమ్

రామాయణములో సీతను రావణాసురుడు లంకకు ఎత్తుకునిపోయి నానా దుర్భాషలతో అవమానపర్చినందుకుగాను ఫలితం సర్వసౌకర్యాలతో స్వర్గసౌఖ్యము అనుభవించే లంకాపట్టణం యావత్తూ సర్వనాశనమైనది. భారతంలో దుర్యోధనుడు ద్రౌపదిని కౌరవసభలో చీరలు విప్పి అవమానపర్చినందుకుగాను తుదకు భారత యుద్ధము జరిగి కౌరవ సామ్రాజ్యము సర్వనాశనమైనది.

కారణమేమంటే స్త్రీని అప్పుడు ఇప్పుడూ ఎప్పుడూ అవమానపర్చుటం మంచిదికాదు. అది అల్లకల్లోలాలకు దారితీస్తుంది. శాంతి అనేది అల్లకల్లోలాలలో మనకు లభించదు. ప్రతి పాపికి బుద్ధి ఇచ్చునది శ్రీ. తల్లిని పూజించే తనయులే నిజమైన శాంతిని పొందగలరు. అమ్మల గన్నయమ్మ ఆగస్ ఆ పరమేశ్వరిని ప్రతి నిత్యం అంబికా దర్బార్ బత్తి ధూపముతో ధ్యానించి నిజమైన శాంతిని పొందండి. అంబికా దర్బార్ బత్తి పరిమళం ఆ జగన్మాతకు చాలా ఇష్టం.

అంబికా దర్బార్ బత్తి తయారుచేయువారు :

AMBICA DURBAR BATHI

అంబికా కెమికల్ ప్రోడక్ట్సు (రిజిష్టర్డు)
పవడుపేట, అనసూయ భవన్, ఏలూరు.
పోస్టు నెం. 216. గ్రామ్ : "AMBICA"
SUVARNA

1975 నవంబరు 2 ఆదివారం	1975 నవంబరు 3 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ పాడ్యమి: రా॥ 9-45 వి॥ వ॥: రా॥ 1-56 వర్జ్యం: ఉ॥ 11-57 నుంచి 12-45 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ అమావాస్య: పా॥ 6-38 స్వాతి: రా॥ 11-30 వ॥ ఉ॥ 7-58 నుంచి 9-24 వరకు; మరల రా॥ 5-37 నుం

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శుష్క వివాదం

మహాభారత యుద్ధం నిజంగా జరిగిందా, లేదా? జరిగితే, ఎప్పుడు జరిగింది?

ఇటీవల ఈ ప్రశ్నలు మన పండిత లోకాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పత్రికల ద్వారా వాదోపవాదాలు జరుగుతున్నాయి. కాని, ఎవరి వాదాలు వారివే అవుతున్నవితప్ప, నిగ్గుతేలడం లేదు; తేలగలదని ఆశించడం కూడా అనవసరం..

నిజానికి ఈ వివాదం చాలా కాలంగా వున్నదేతప్ప, కొత్తది రాదు. అసలు మన పూర్వులకు — పాశ్చాత్యులకున్నట్టుగా — చారిత్రక దృక్పథమే లేదు. ఉన్నది పౌరాణిక దృక్పథం మాత్రమే. అందువల్లనే, మన పూర్వచరిత్రలో పెద్ద అంశాలు ఈనాటికి కూడా సందిగ్ధంగానే మిగిలిపోయాయి. అయినప్పుడు, మహాభారత చారిత్రక సత్యాసత్యాల విషయం అగమ్యగోచరంగా పుండిపోవడంలో వింత లేదు.

మహాభారత యుద్ధం క్రీస్తుపూర్వం అయిదు వేల ఏళ్ళనాడు జరిగిందని, మూడువేల ఏళ్ళనాడు జరిగిందని, 1400 సంవత్సరాలనాడు జరిగిందని, 900 సంవత్సరాలనాడు జరిగిందని విభిన్న వాదాలు ఇరవై సంవత్సరాల నుంచి వున్నవే. ప్రస్తుత వివాదంలో పేర్కొనిన పండితులు కూడా ఈ వాదాలకు తప్పి, ఇటు తిప్పి ఇటుమీదికి వస్తుండడం తప్పితే కొత్తగా చేసేదేమీ కనబడదు.

ఈ వివాదాన్ని కొత్తగా లేవనెత్తి, రేకెత్తించినవారు చరిత్రకారుడు శ్రీ ఎ. సి. సర్కార్. ఆయన మహాభారతాన్ని చాల వరకు కల్పితంగా కొట్టివేశారు. ఆ యుద్ధం జరిగివుంటే, అది రెండు తెగల మధ్య జరిగిన చిన్న కలహమై వుంటుందని, ఆ ఉదంతాన్ని తర్వాతి తరాలవారు గోరంతలు కొండంతలుగా పెంచివేశారని ఆయన వాదం. దీన్ని పురావస్తు శాస్త్రవేత్త శ్రీ సాంకాలియా సమర్థించారు.

సనాతనవాదుల వాదం ప్రకారం మహాభారతయుద్ధం క్రీస్తుపూర్వం 3100 ప్రాంతంలో జరిగివుండాలి. దీనికి వారు ఏవేవో జ్యోతిష విషయాల ఆధారాన్ని చూపిస్తున్నారు. కాని, ఇది నిజమైతే బుద్ధుడిని క్రీస్తుపూర్వం 1800 ప్రాంతానికి జరపవలసి వస్తుందని, హరప్పా, మొహంజొదారోల పద్ద బయల్పడిన చారిత్రక విషయాలు కూడా ఈ వాదం విరుద్ధమైనదని చరిత్రకారుల వాదం. క్రీస్తుపూర్వం 1400 ప్రాంతంలో ఆ యుద్ధం జరిగినదన్న వాదం కూడా నిలవదని, ఐహుకా క్రీస్తుపూర్వం 1000—900 ప్రాంతంలో జరిగి వుండవచ్చునని పురాతన్తు శాస్త్రవేత్తల అభిప్రాయం.

ఏదైనా, ఇది కేవలం వివాదంగా కనబడక మానదు. మహాభారతం యథాతథంగా జరిగిందని నమ్మే చాలమందిని ఎన్ని చారిత్రక నిదర్శనాలైనా మార్చలేవు. ఇక చారిత్రకులైనా, ఇప్పటికంటె స్పష్టమైన ఆధారాలు లభించేవరకు దాని కాలనిర్ణయాన్ని చేయజూడడం అసమంజసం.

ఈ వాదోపవాదాలు ఎలా వున్నా, ఒక గ్రంథంగా మహాభారతానికి భారతీయ జీవనంపై, సంస్కృతిపై, సాహిత్యంపై, చింతనపై కల ప్రభావాన్ని ఎవ్వరు కాదనలేరు. అది మనూలు ఎనిమిదివేల శ్లోకాలుగా ప్రారంభమై అక్షలక్షలుగా పెరిగిన గ్రంథం. అందువల్ల, దానిలో ఏ కొట్టిగానో చారిత్రక యథార్థం వుండవచ్చునేమోగాని, మిగిలినదాన్ని కల్పిత కథగానే పరిగణించాలి. అలా కల్పిత కథగా పరిగణించినంతమాత్రాన దాని విలువ తగ్గదు. సాహిత్యంగా దాని విలువ దానిదే. ఇతిహాసంగా ఎదిగిన దాని కథనశక్తి, దానిలో అంతర్లీనమై వున్నదర్శనం పాఠకుల్ని ఆకట్టుకుంటాయి. యథార్థంగా జరగకపోయినా, సామాజిక దృక్పథాలు, చింతనపై ప్రభావాన్ని నెరపిన గ్రంథాలు ప్రపంచంలో ఎన్నివున్నా దాని పోటీకు నిలబడినదే మహాభారతం.

సంగ్రహ వార్తలు

కువైట్‌కు మరి పంద బస్సుల ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 1— కువైట్‌కు అదనంగా మరి పంద బస్సులను ఎగుమతి చేయడానికి ఒప్పందంపై సంతకాలు చేయడం జరిగింది. 120 బస్సుల సరఫరాకు ఇదివరకే ఒప్పందం జరిగింది. ఈ బస్సుల విలువ 3 కోట్ల 25 లక్షల రూపాయలు.

శ్రీలంకలో ఇండియా నూతన హైకమిషనర్

న్యూఢిల్లీ, నవంబరు 1— విదేశ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ గుర్‌బచన్ సింగ్ శ్రీలంకలో ఇండియా నూతన హైకమిషనర్‌గా నియమితులైనారు.

స్వేచ్ఛామార్కెట్ చక్కెర ధర 5 రూపాయలు హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 1— స్వేచ్ఛామార్కెట్ చక్కెర విక్రయ ధరను నవంబరు నెలకు క్వింటాల్‌కు 305 నుంచి 310 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నది.

వరదలకు గురైన రాష్ట్రాలకు ప్రపంచ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 1— వరదలకు గురిఅయిన బీహార్, గుజరాత్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు 9 కోట్ల 60 లక్షల రూపాయల మేరకు ఆహార పదార్థాలను ప్రపంచ ఆహార కార్యక్రమం కింద అందజేయడానికి ఒప్పందం కుదిరినది.

దక్షిణాఫ్రికాకు పెట్రోల్ సరఫరా నిలిపివేతకు సూచన

న్యూయార్క్, నవంబరు 1— జాతి వివక్షత విధానాలను అనుసరిస్తున్న దక్షిణాఫ్రికాకు పెట్రోల్ సరఫరాపై ఆంక్షలు విధించాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి రాజకీయ కమిటీలో లిబియా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

స్పానిష్ సహారా సమస్యపై మాడ్రిడ్‌లో చర్చలు

మాడ్రిడ్, నవంబరు 1— స్పానిష్ సహారా సమస్యపై మొరాక్కో, మారిటానియా విదేశాంగ మంత్రులు స్పెయిన్ ప్రభుత్వ కొత్త కర్తలు ముగించుకొని తిన్న రాత్రి స్వదేశాలకు తిరిగివెళ్ళారు.

కర్ణాటకలో జరిగిన మోటార్ల, ముఖ్యంగా స్కూటర్లు, కార్ల దొంగతనాలలో అధిక భాగం బెంగుళూరులో సంభవించినవేనని బోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. వి. ఎస్. రావు చెప్పారు.

ఆర్థిక స్తోమత లోపించిన పంచాయతీరాజ్ సంస్థలు

(నిన్నటి సంచిక తరువాయి)

పంచాయతీ రాజ్య సంస్థలు ప్రజాస్వామ్య సుస్థిరత్వానికి ప్రథమ సోపానాలుగా పరిగణింపబడుతున్నవి. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నుకొనేవారికి కల్గినన్ని వ్యక్తిగాని, వ్యక్తులుగాని బాధ్యత వహిస్తాడు. ఎన్నుకొనేవారికి తాము ఎన్నుకున్న వ్యక్తిమీద విశ్వాసం పడిరినప్పుడు దించే అధికారం వుండడం కూడా ప్రజాస్వామ్య సంప్రదాయం. ప్రధానిగాని, ముఖ్యమంత్రిగాని, పార్లమెంటు, శాసనసభల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు రాజీనామా ఇవ్వడం ప్రతి ప్రజాస్వామ్యంలోను అనుసరిస్తున్న విధానమే. అయా పదవులకు సుస్థిరతను కల్పించడంకోసం ఆ విశ్వాసాన్ని ప్రకటించే హక్కును వదులుకోవడంలేదు.

ప్రభుత్వం తలపెట్టిన సవరణబిల్లులను పరిశీలించినపుడు ఈ ప్రజాస్వామ్యపు పద్ధతి సంప్రదాయాన్ని పాటించినట్లు కనబడదు. ఉదాహరణకు, సమితిలోని గ్రామ పంచాయతీ సభ్యులందరిచేత ఎన్నుకోబడిన సమితి అధ్యక్షుడు అలా ఎన్నుకొన్న సభ్యులకు ప్రత్యక్షంగా బాధ్యుడు కావడం లేదు. గ్రామ పంచాయతీ సభ్యులు సమితి సభ్యులు కాదు. విశేషించి సవరణ బిల్లుల ప్రకారం అవిశ్వాస తీర్మానం నేరుగా ఎన్నికైన అధ్యక్షులకు వర్తించదు కాబట్టి పంచాయతీ సమితి సభ్యులు కూడా అవిశ్వాసం ప్రకటించడానికి వీలులేదు. ఒక వేళ అటువంటి అవకాశమే యిస్తే అధ్యక్షుని ఎన్నుకొనే మెజారిటీ సభ్యులు (పంచాయతీ సభ్యులు) ఒకరైతే, దింపే అవకాశం మరొకరికి ఇచ్చినట్టవుతుంది. ఇక్కడ వైరుధ్యం ఏర్పడుతుంది.

ఇక్కడే పదవికి సుస్థిరత కల్పించాలనే లక్ష్యంలో పదవినే 'నియంత'గా చేసినట్టవుతుంది. అధికారం కేంద్రీకృతమైన ఈ పదవి నియంత్రణ లేనిచో అధికార దుర్వినియోగానికి దారి తీయవచ్చు. ముఖ్యంగా "అవిశ్వాస" ప్రకటనను ఏదో రూపంలో తాపు యివ్వకపోవడం ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకు, మౌలిక సూత్రానికి విరుద్ధంగా తోస్తుంది.

అయితే, అలా అధికార దుర్వినియోగం జరిగినప్పుడు శాశ్వత తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఎప్పుడూ వుందని చెప్పవచ్చు. అట్లనుకునుంచి ప్రజాస్వామ్యం వేరూనడానికి అభిలషించే పద్ధతేగాని ఈ పద్ధతి దోహదకారి కాదు; కాలేదు.

వచ్చే శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టబోతున్న ఈ సవరణ బిల్లులను గురించి ప్రభుత్వం, శాసనసభ్యులుకూడా ఈ వైరుధ్యాన్ని గురించి పునః పరిశీలించాలి.

ఆర్థిక వనరులు

ప్రధానంగా ఈ సంస్థలు సిద్ధీకృతమై పోవడానికి కారణం తగినన్ని ఆర్థిక వనరులు లేకపోవడమే. దక్కుతైన శాశ్వతంగా అవి ప్రభుత్వం మీద ఆధారపడి వున్నాయి. ఆ వచ్చే నిధులు కూడా పరిమితంగా వుంటున్నవి. కాని, తీర్చవలసిన ప్రజావసరాలు బహుముఖంగా విస్తరిల్లినాయి. ప్రతి పైసాను ఈ విధంగా ప్రభుత్వంమీద ఆధారపడితే ఈ సంస్థల శక్తి వాపుగ్రాల్లవల్ల ప్రజల విశ్వాసం దిగజారిపోగలదని, వీటి హోదాను, స్వయం పరిపాలన ప్రతిష్ఠతికి భంగం వాటిల్లగలదని శ్రీ వెంగళరావు సంఘం. శ్రీ నరసింహం కమిటీ రెండూ అభిప్రాయపడ్డవి. సొంత ఆర్థిక వనరులు పుండడమేగాక అవి వినియోగ రీతిలో కూడా వుండాలని భావించినవి.

ఈ సందర్భంలో శ్రీ నరసింహం సంఘం చేసిన సిఫారసులు గమనార్హాలు. అవి—

ఎ) భూమిశిస్తును రెట్టింపుచేసి దానిని ఈ సంస్థలకే ఇవ్వాలి.

బి) భూమి శిస్తుపై సెస్సును రూపాయికి 50 శాతం పెంచి, ఆ మొత్తాన్ని కూడా ఈ సంస్థలకే కేటాయించాలి.

సి) రాష్ట్రంలో వసూలైన అమ్మకం పన్నుపై 50 శాతం సర్చార్జి విధించి తద్వారా లభించే మొత్తంలో 80 శాతాన్ని ఈ సంస్థలకు, మిగిలిన 20 శాతం మొత్తాన్ని మునిసిపాలిటీలకు కేటాయించాలి.

డి) మద్య ద్రవ్యాలను విక్రయించే దుకాణాలకు సెస్సు వీజుపైన 5 శాతం సర్చార్జి వేసి తద్వారావచ్చే మొత్తాన్ని పూర్తిగా ఈ సంస్థలకు ఇవ్వాలి.

ఇ) మోటారు వాహనాలపన్ను చట్టం వల్ల లభించే ఆదాయంలో మూడవవంతు మొత్తాన్ని ఈ సంస్థలకు కేటాయించాలి.

ఆదనపు నిధులు పెరుగుతున్న కొద్దీ పనులను సక్రమంగా నిర్వర్తించడానికి పైన సూచించిన ఆర్థిక వనరులను సమకూర్చి ఈ సంస్థల ఆర్థిక పాటవాన్ని పటిష్టం చేయాలి. ఇంతేకాదు. ఈ సంస్థలు లాభదాయకమైన పథకాలు చేపట్టి స్వీయాదాయాన్ని పెంపొందించుకునే పద్ధతులనుకూడా కల్పించాలి.

అభివృద్ధికార్యక్రమాలలోనే విపరీతం కావలసిన ఈ సంస్థలు ఆదాయాభివృద్ధి సాధనాలపైపు దృష్టి మళ్ళించడం శ్రేయోదాయకం కాదన్న వాదన కూడా పరిగణనకు రాదు. అవసరాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికే నిధులు పెరుగుతూ వున్న ఈ తరుణంలో ఆదాయాన్ని అభివృద్ధి చేసుకునే పథకాలు చేపట్టి స్వయం సహాయం చేసుకోవడం ప్రశంసార్హమైన ప్రతిపాదనేగాని, గర్హనీయం కాదు. అవసరపు ఆదాయాభివృద్ధి చేసుకొనినవారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చు.

ఈ సంస్థలపట్ల ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి అభివృద్ధి కార్యక్రమాలేగాక సంక్షేమ సహ కార్యక్రమాలలో ప్రతి ఒక్కదానిని ఈ సంస్థల అదీనంలోకి తీసుకురావాలి. శాంతి భద్రతలు, న్యాయం, రెవిన్యూ పరిపాలన పంచాయితీల్నిటిని మినహాయించి, సాధారణ పరిపాలన అంతా క్రమంగా ఈ సంస్థలకు అప్పజెప్పాలి. అప్పుడేజాతిపిత మహాత్మా గాంధి కలలుగన్న గ్రామస్వరాజ్యం ఆవిర్భవించగలదు.

—శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు

భీమవరం లేఖ

లయన్స్ క్లబ్ సేవలు

సుమారు 60 వేలమందికి పైగా జనాభాగల భీమవరం పట్టణంలో అయిదు సంవత్సరాల క్రిందట 1970 లో ఏర్పడిన లయన్స్ క్లబ్ సమాజంలో బలహీనవర్గాలకు సకల సేవలు చేపట్టి ప్రజల మన్ననలను అమితంగా చూరగొంటున్నది.

ప్రస్తుతం 80 మంది సభ్యులుగల ఈ సంస్థలో చాలమంది యువకులు, డాక్టర్లు పాల్గొంటున్నారు. సాంఘికంగా, విద్యారంగంలోనేగాక వైద్యరంగంలో కూడా అపారమైన సేవలు చేస్తున్నారు.

కన్ను ఏర్పరిచిన సంవత్సరంలోనే స్థానిక బస్సుస్టాండులో సుమారు 2,500 రూపాయల ఖర్చుతో ఆధునిక సౌకర్యాలతో మహిళలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులను నిర్మించారు.

అదే సంవత్సరం అగ్నిబాధితులకు ఇక్కడకు ఏనిమిది మైళ్ళలోపున్న కాళ్ళ గ్రామంలో వెనుకకలిగిన తరగతుల హాస్టల్ విద్యార్థులకు దుస్తులు, పరుపులు పంచిపెట్టారు. స్థానిక కన్ను సభ్యులు శ్రీ మానేపల్లి సూర్యారావు ప్రతి సంవత్సరం సుమారు ఆరు వేలమందికి అన్నదానం చేస్తున్నారు.

కన్నుబాబు 25 00 రూపాయలఖర్చుతో మునిసిపల్ వార్డులలో పాలకేంద్రాలను, బస్సు షెల్టర్లను నిర్మించారు.

ప్రతి సంవత్సరం వారు పేద విద్యార్థులకు పెయ్యి రూపాయలు స్కాలరషిప్పులనుకూడా ఇస్తున్నారు.

ఈ పట్టణంలో వార్డులవారీగా పనిచేస్తూ పోలియో వ్యాధి నివారణకు మందులను, కలరా రాకుండా ఇంజక్షన్లను, కోరింత దగ్గుకు ఇంజక్షన్లను, ట్రివిల్ యాంటిజన్ ఇంజక్షన్లను ఇవ్వడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.

ముఖ్యంగా మురికివాడలకు మందులతో మొబైల్ యూనిట్‌వారు వెళ్ళి ఉచిత వైద్యసహాయాలను అందచేస్తున్నారు.

గత సంవత్సరం జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమార స్వామిరెడ్డి సలహాలతో 65 వేల రూపాయల ఖర్చుతో ఇక్కడ సుమారు పక్షిరోజులపాటు ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించి, వెయ్యి శస్త్ర చికిత్సలను చేశారు.

సుమారు 78 సంవత్సరాల వయస్సుగల ఆబ్రహాం అనే వ్యక్తిని హైదరాబాద్‌కు పంపి, కంటిచూపు రావడానికి ఇతరుల కండ్లను అమర్చడంద్వారా చికిత్స జరిపించారు.

క్లబ్బు సభ్యులు డాక్టరు సుందరరామరాజు, డాక్టరు బాదరాజు ఏర్లు ప్రాంతాలకు వెళ్ళి కంటివైద్యం చేస్తున్నారు.

ఇటీవలే వారు ఇక్కడకు సుమారు ఎనిమిది మైళ్ళలో వున్న గొల్లవానితిప్పలో సరిగూడుపాటు, దేవ్యాంతిప్ప, పాతళ్ళమెర్క తదితర వెనుకబడిన గ్రామాలలో నీరు వేడలకు సి.ఎ.డి. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు డాక్టరు ఎం. ఎస్. శాస్త్రి సలహా మేరకు శిబిరాన్ని నిర్వహించారు.

క్లబ్బు సభ్యులు స్థానిక వాణిజ్యమండలి భవనానికి సుమారు 4 వేలరూపాయలను విరాళంగా ఇచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారి భవన నిర్మాణానికి ద్రవ్య సహాయం చేశారు. కొటికలపూడి గోవిందరావు కళాశాలకు కూడా తగురీతిన వీరు ద్రవ్య సహాయం చేయడానికితీర్మానించారు.

ఈ విధంగా అన్ని రంగాలలో స్థానిక లయన్స్ క్లబ్బువారు కృషి చేయడం ప్రజల ప్రశంసకు పాత్రమైనది.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి

పరిస్థితులకు అనుగుణంగా ముస్లింవిద్యాపద్ధతులమార్పు

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఉద్బోధ

లక్నో, నవంబరు 1— ముస్లిములు ముందంజవేసి దేశ పునర్నిర్మాణంలో పాల్గొనాలని అదనపక పరిస్థితులకు అనుగుణంగా సాంప్రదాయిక ముస్లిమ్ విద్యా సంస్థల బోధనాంశాలలో మార్పులు చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ విజ్ఞప్తిచేశారు.

లక్నోలోని దారుల్ ఉలూమ్ నద్వాతుల్ ఉలామా సంస్థ శతవార్షికోత్సవం సందర్భంగా పంపిన సందేశంలో ఆయన పై విధంగా అన్నారు.

నద్వాతుల్ ఉలామా, అరబిక్ హిందూ వంటి సంస్థలకు స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణిలోగా నిలచిన సంప్రదాయం వున్నదని ఆయన అన్నారు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అన్వర్ సాదాత్ ఒక సందేశం పంపారు. ప్రస్తుత పరిస్థితులను సత్యంగా అవగాహన చేసుకొని సామ్రాజ్యవాదులు రెచ్చగొట్టి కల్పిస్తున్న విచ్ఛిన్నకర ధోరణులను అంతమొందించడానికి ఇటువంటి మహాసభలు తోడ్పడగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు.

'శతవార్షికోత్సవం సందర్భంగా నద్వాతుల్ ఉలామా నాలుగురోజులపాటు జరిగే ప్రపంచ ఇస్లామిక్ మహాసభను ఏర్పాటుచేసింది.

1898 లో ఈ సంస్థ ఏర్పడినది. ముస్లిమ్ మత సంబంధమైన విద్యా పద్ధతులను పరిష్కరించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ సంస్థ ప్రచురించిన పాఠ్య గ్రంథాలను వివిధ అరబ్ దేశాలలోని విద్యాసంస్థలు సైతం ఉపయోగిస్తున్నాయి.

"తెలుగుతనం ఉట్టిపడే చక్కని తెలుగు చిత్రం"

"ముత్యాలముగ్గు" శతదినోత్సవసభలో ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— శ్రీరామ చిత్రవారి "ముత్యాలముగ్గు" శతదినోత్సవ చెరుకలను నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

అయిదు కోట్ల ఆంధ్రుల సమైక్యతకు పునాదులువేసిన ఆంధ్రప్రదేశ్ అవతరణ పథ సందర్భంగా ఈ పండుగ కూడా జరగడం సంతోషంగా వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ముదర్శన్ 70 ఎం.ఎం. థియేటరులో జరిగిన ఈ సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షతవహించారు. చిత్ర నిర్మాతకు తోడ్పడిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు సుప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మెమెంటోలు ప్రదానం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ తండోపతండాలుగా ఈ ఉత్సవానికి వస్తున్న జనసందోహాలను చూస్తూనే ఆబాలగోపాలాన్ని ఈ చిత్రం ఎంత ఉత్సాహపరిచిందో తెలుస్తుందని అన్నారు.

కొత్త తారలతో ప్రయోగాదం పొందే చిత్రాన్ని నిర్మించిన ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముప్పయిదు ఇంకా చక్కని చిత్రాన్ని తీయాలని శ్రీ వెంగళరావు సూచించారు.

శ్రీ అవుల సాంబశివరావు మాట్లాడుతూ పేరులోనే తెలుగుతనాన్ని నింపుకున్న "ముత్యాల ముగ్గు" చిత్రం ముళ్ళపూడి కథలవలె, బాపు "బొమ్మ"వలె హాయిగా ఆహ్లాదం సాగిందని అన్నారు.

కథ పొందే అయినప్పటికి ఎక్కడా తొట్రు పడకుండా, తొందరపడకుండా చక్కని ఎలుకుబడితో రసోత్పత్తితో ఈ చిత్రాన్ని సమర్పించారని ఆయన అన్నారు.

పిల్లకాయలకో సుందర ప్రదేశాలను చెప్పక ఆంధ్రదేశంలోని అందచందాలనే దర్శకుడు, ఛాయాగ్రాహకుడు ఎంతో నైపుణ్యంతో చూపారని శ్రీ అవుల ప్రశంసించారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ నటీనటుల ప్రాధాన్యత లేకుండా కథకు ప్రాధాన్యతనిచ్చి ఈ చిత్రాన్ని రూపు, రమణలు నిలబడేటంలో జాగ్రత్త వహించారని అన్నారు.

ఈ చిత్రంలో ఇషాన్ ఆర్య ఎంతో నవీనతను చూపారని ఆయన ప్రశంసించారు. రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, కొత్త నటులు కూడా ఎంతో చక్కగా నటించారని, ఆయన అన్నారు.

"ముందుంచి ప్రజలు మరింత చక్కని చిత్రాలను ఆశిస్తున్నారు. కాబట్టి మీసామర్థ్యాన్ని తప్పుదారి పట్టకుండా జాగ్రత్త పడాలని" శ్రీ రావు, శ్రీ రమణలకు శ్రీ అక్కినేని సలహా ఇచ్చారు.

ముత్యాలముగ్గు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకొనగలదన్న ఆశాభావాన్ని శ్రీ అక్కినేని వ్యక్తంచేశారు.

కథారచయిత శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ, దర్శకుడు శ్రీ దాసరి తమపున ప్రముఖ కవి శ్రీ ఆరుద్ర ప్రసంగించారు.

"రాష్ట్ర అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో "ముత్యాలముగ్గు" మహిళలకు ఒక కానుక అని ఆరుద్ర కొనియాడారు. ఈ చిత్ర నిర్మాణానికి పూర్వం శ్రీ రమణ శ్రీ దాసు, నిర్మాత శ్రీ ఎం.వి.ఎల్.లు చేసిన కృషిని ఆయన వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 12 థియేటర్లలో శతదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నదుకు తన సంతోషాన్ని వ్యక్తంచేస్తూ, తొలిత చిత్రనిర్మాత శ్రీ ఎం. వి. ఎల్. నరసింహారావు కళాకారులందరికీ పేరు పేరున స్వాగతం పలికారు. డాక్టరు సి. నారాయణరెడ్డి కార్యక్రమానికి వాఖ్యానం చేశారు.

ఈ చిత్రంలో నటించిన రావు గోపాలరావు, శ్రీధర్, రాంబాబు, అల్లు రామలింగయ్య, మాడా వెంకటేశ్వరరావు, సుమారి సంగీత కూడా ప్రసంగించారు.

వీరు కాకుండా ఈ వేడుకలలో క్రింది వారు పాల్గొన్నారు:

శ్రీమతి సూర్యకాంతం, ముక్కామల, అల్లా జానర్దనరావు, పరిమళాదేవి, నాజీ రంగారావు, సుమారి జయమాలిని, హాలం, కళ్యాణి, దేవిరాధ, మాస్టర్ మురళి, పి. సురేష్, పి. వెంకటేశ్వరరావు.

నటీనటులు, ఛాయాగ్రాహకుడు శ్రీ ఇషాన్ ఆర్య, సంగీత దర్శకుడు శ్రీ కె. వి. మహాదేవన్ మెమెంటోలు స్వీకరించారు.

తొలుత "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అనే ప్రార్థన గీతాన్ని నిడదవోలు వేంకటరావు, శ్రీ ఎస్. వి. బాలసుబ్రహ్మణ్యం పాడారు. సుదర్శన థియేటర్ యజమాని శ్రీ సంజీవాల్ వందన సమర్పణం చేశారు.

కళావని

శ్రీమతి వేదవల్లి అపూర్వ గానం

చక్కని గాత్రం, పలికినంత శాస్త్రజ్ఞానం, మంచి సంప్రదాయం, రంజకమైన బాణీ — వీటికితోడు అవగాహనతోకూడిన పరికరంతోడ ప్రక్కవాద్యాలు. ఇక కచేరీ అద్యంతం రక్తి కట్టకేమవుతుంది? అట్లా అదు 80 వ లేటి పాయింత్రం సద్గురు సంగీతసభ అధ్వర్యాన స్థానిక హనుమంతరాయ గ్రంథాలయం హాలులో గానం చేసిన శ్రీమతి ఆర్. వేదవల్లి తన మృదుమధురమైన గానంతో శ్రోతలను ఎంతగానో ఆకర్షించింది.

రాగదర్శనంతో ప్రారంభమైన ఈ కచేరీలో శ్రీమతి వేదవల్లినాటు, వరాళి, సావేరి, అరహర్ప్రియ, నాట, కాంభోజి రాగాలలో అంశాలు రసవత్తరంగా గానం చేశారు. సావేరిలో త్రిశ్రగతి కీర్తన 'శంకరి'లో ఆమె స్వరకల్పనలో మంచి పిర్యత్తు ప్రదర్శించారు అరహర ప్రియ ఆలాపనలో తారస్థాయిలో సంచారాలు చాలా రక్తిగా ఉన్నాయి. వయోలిన్‌పై సహకరించిన సుమారి ఏ. కన్యకుమారి కూడా అరహర్ప్రియ, కాంభోజి రాగాలు ప్రతిభోపేతాలయినాయి. చక్కని లయజ్ఞానం, కృతిచేసిన ప్రదర్శించే ఈ యువ వాయులిన కళాకారిణి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది.

శ్రీమతి వేదవల్లి తరువాత గానంచేసిన "పాట" లోని "అన్నపూర్ణే" ఇటీవల ప్రచారంలోకి వస్తున్న పురాతన చక్కని ముత్తుస్వామి దీక్షితుల కృతి. తరువాత ప్రధానాంశమైన కాంభోజరాగంలోని 'ఓ రంగనాయి' గానం చేశారామె. రాగం నిండుగా ఉంది. ముఖ్యంగా 'మాలోక పైనుంచి దిగివుయి' అనేచోట నెలవు, స్వరకల్పన ఎంతో బాగున్నాయి. ఎంతో దూరదృష్టితో మృదంగ సహకారం అందించిన శ్రీ సి. కె. శ్యామసుందర్ ఈ కృతి చివర 'తని' స్థిమంగా, 'సీప్'గా వాయించారు. కచేరీలో చివరి అంశాలు రామాలిలో శ్లోకం, రామదాసు, తుకారాం కీర్తనలు, తిల్లాన, సంగీత రసికులకు తృప్తి కలిగించే కచేరీ ఇది.

—"మోహన."

జాతీయ ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 1— 1973-74లో జాతీయ ఆదాయం 24.5 శాతం పెరిగింది. 1972-73లో పోల్చితే ఇది గణనీయంగానే వున్నదని చెప్పవచ్చు. 1972-73లో జాతీయ ఆదాయంలో పెరుగుదల 8.3 శాతం మాత్రమేవుంది. 1973-74లో ఆదాయంలో ఇంతగా పెరుగుదల కనిపించడానికి పరిశ్రమలకు సంబంధించి కారణమని భావిస్తున్నారు. విద్యుద్ధారాలు 1973 లగాయ్ దురదృష్టవశాత్తు ఇబ్బందులు ఏర్పడినవి.

జనవాక్యం

మెట్ట పైర్లకు పన్నుల రద్దు

అధిక వర్షాల వలన మెట్ట పైరులు నష్టం. పెనరు, వేరుశనగ పంటలకు తీవ్ర మూగ నష్టం వాటిల్లినది.

పంట ఉత్పత్తి తగ్గడమే కాక పండిన పంట పర్చాల వలన తడిసి మొలకెత్తి నిరుపయోగమైపోయినది. మంచి వరకు తడిసిన పంట రేటు బాగా పరకు తేలా వున్నది. వ్యాపారులు తడిసిన పరుగును తీసికోవడానికి తిరస్కరిస్తున్నారు.

వేరుశనగ పంటకు సుమారు ఎకరానికి మూడు వందల రూపాయలవరకు పెట్టుబడి పెట్టగా అది పరాలకు ఇప్పుడు రెండు మూడు వస్తాల వరకే దాదాపు పంట చేతికి వచ్చినది. కొన్ని సందర్భాలలో రైతులు వీరుకు కూలి ఎకరానికి పంట కూలీలకు కూలి లేక పంటలోని సగ భాగం పంచిఇవ్వడం కూడా జరిగినది.

పొగాకు, పొన్నపంటి పైరులు వేయడానికి కూడా వీలులేని అధిక వర్షాలకు పూనీ. భావి కొలాన్ని అలముకొని రైతులు భయాందోళనలు చెందుతున్నారు.

వేరుశనగ పంటకు కమర్షియల్ బ్రావెంట్ పొగాకర్యం కాని, పెనరకు పొగాకర్యం కాని, ఇన్సూరెన్స్ పర్సెంటేజ్ కాని, వెలపు పొగాకర్యాలు కాని లేక వీరు బాధితులను గుర్తిస్తున్నారు.

1973 లో కేంద్ర ప్రభుత్వంవారు తలపెట్టిన అయిదు లక్షలమంది జీవనోపాధి పథకం కింద కొన్ని హైకైటెలో చేతన కార్యక్రమాలను 150 రూపాయల్ జీతంతో నియమించారు. తొడ్డుతి నెలలు ప్రభుత్వంనుండి పిలిచిన నిధులతో ద్వారా జీతాలను ఇచ్చారు. ఆ తరువాత వీరి జీతాలను సంఘాలే భరించవలసిన నిబంధన ప్రవేశపెట్టారు. సంఘ ప్రవేశపెట్టు ఈ చేతన కార్యక్రమం జీతాలను ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. వీరికి కూడా ఏ విధమైన పర్సెంటేజ్ కండిషన్‌లు ఇంతవరకు లేవు.

రాష్ట్ర ప్రభుత్వంవారు ఈ సమస్యను పరిష్కర

ఆదివారం అనుబంధం

కృషి, శిక్షణ, కార్యదక్షత మూర్తీభవించిన ఉక్కు మనిషి

సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్

["ఇండియన్ బిస్మార్క్"గా పెరెన్నికగన్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ శతజయంత్యుత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—ఎడిటర్].

బెల్గాంలో పాయింట్రం అహమ్మదాబాద్‌లోని ఒక క్లబ్ ఆవరణలో గాంధీజీకి ఉపన్యాసం ఏర్పాటుచేయబడింది. అప్పుడు ఆయన పిక్నిక్‌కు బయలుదేరి తిరిగి వస్తున్నారు. కనుక ఆయన వచ్చి ప్రసంగించవలసిందని ప్రేక్షకులు కోరారు. ప్రేక్షకవారిని మూగుగుడ్డి కట్టించి ప్రేక్షకులు వచ్చారు. అందుకు మీరు పట్టుబట్టినందుకు సంతోషమేనని మహాత్ముడు గద్గద స్వరంతో అన్నారు. ఇకనుండి మీరు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోవడానికి మీకు ఈ ఉపన్యాసం ఉపకరిస్తుందని ఆశిస్తున్నాను. ఇకనుండి మీరు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోవడానికి

సిక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(M.B.B.S.) N.D. F.N.S.U.(CEYLON) R.A.M.P.
మెడికల్ మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

వర్గీకృత ప్రకటనలు

EDUCATIONAL

అలోపతిడి.ఏ.ఎమ్.సి. డిప్లొమా & ప్రాక్టికల్ ట్రెయినింగ్ 5-12-75 టు 22-12-75 ప్రాస్పెక్టసుకు రు. 2-00 ఎం. ఓ.
Gandhi Medical Institute (Govt. Regd.) Kalammagudi St, Tirupati.

కరెంటు కవ్వం

గ్రామ లేకుండా వెన్న తీయుటకు కి విమానములో వెన్న తయారు-నెలకు కి పైనలు కరెంటు అద్దు - ధర: 250 రూపాయలు మాత్రం.
తయారు చేయువారు:
సోనో విజన్
పీలూరు రోడ్డు, విజయవాడ-2.

సినిమా హాలు అమ్మకం

సింపెక్సు. E 7 డబుల్ ప్రొజక్టర్స్ ఇంజను, జనరేటరు, బుర్జీలు, బెంచీలు కొత్తగా పేటు బ్రస్సులో నిర్మించి ప్రస్తుతం నడుస్తూయున్న నవయుగ టాకీస్ అమ్మబడును. కావలసినవారు వచ్చి చూచుకొనవచ్చును.
ఇట్లు,
మహమ్మద్ షాజహాన్ ఏలి సుబ్బారావు
వింతూరు, కృష్ణాజిల్లా కాలూరు.
ఖమ్మం జిల్లా

ప్రకటన

A. P. Public Service Commission Exams All Previous years Question Papers of our and other states also on all Subjects for Group-1 services Above 500 Pages Rs. 21/- (Postage Rs 3/- extra) Limited Copies. Order immediately. వందాయత్ పబ్లికేషన్స్, (ఇండియా ప్రెస్) చెట్టాబజార్, హైదరాబాద్-2. ఫోన్: 52870.

పెండరు నోటీసు

శ్రీ పెదపంచాయతీ సమితి కార్యాలయము
Re. No E 1/1168/1975
తేది: 28-10-1975

పెద పంచాయతీ సమితి పరిధిలో [illegible] ఈ క్రింద నుపహరించబడిన వస్తువులు మరియు ఇతర [illegible] వస్తువులు పబ్లిసిచేయు [illegible] పెండర్లు కోరబడుచున్నవి. పెండర్ ఫారములు మరిపెడ పంచాయతి సమితి ఇన్లాకు డెవలప్‌మెంటు అధికారిగారికి ఈ ప్రకటన పేపరులో పడిన 15 రోజులలోగా అందవలయును. మరియు పెండర్లు అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు ఆఫీసులో ఇన్లాకు డెవలప్‌మెంటు అధికారిగారిచే తెరవబడును. తరువాత వచ్చిన పెండర్లు అంగీకరించబడవు. పెండరుదారు రు. 250-00లు చొప్పున సమితి నిధికి జమ కట్టవలయును.

1. సైన్సు సామాను. 2. పటములు. 3. సాంఘికశాస్త్ర పటములు. 4. మాడ్రన్ మెటీరియల్ ఇన్స్ట్రుమెంట్సు.

వివరములు సమితి ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనగలరు.

ఇన్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.
మరిపెడ.

పెండరు నోటీసు

కోరుకొండ పంచాయతీ సమితి
ఆర్.సి. నెం.1960/74E1 ది.25-10-75

కోరుకొండ పంచాయతీ సమితి యాజమాన్యమునగల పాఠశాలలకు, పర్నీచరు. (బేంచు కుర్చీలు, టేబుళ్లు, నల్లబల్లలు, పెట్టెలు) సరఫరా చేయుటకు సీలువేసిన పెండర్లు ది. 25-11-75 సాయంత్రము 3-00 గంటల లోపల కోరబడుచున్నవి. పెండర్లు అదేరోజున సాయంత్రము 4-00 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు లేక వారిచే అధికారము పొందినవారిచేత హాజరయిన పెండరుదారుల సమక్షమున తెరువబడును.

పెండరు షరతులు, ఫారములు, ది. 25-11-75 తేదీ లోపుగా ఆఫీసునందు పొందవచ్చును. సదరు పెండరు ఫారములకు పంచాయతీ సమితి, కోరుకొండ నిధులకు రు. 10-30లు జమకట్టి పొందవచ్చును. మరియు డిపాజిట్ రు. 250/- చెల్లించవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

పై పర్నీచరు ది. 25-12-75 నాటి లోపుగా పంచాయతీ సమితి ఆవరణలో డెలివరీ చేయువలసియుండును. ఎవరైనదైనను అంగీకరించుటగానీ, నిరాకరించుటగాని సర్వాధికారములు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కలిగియున్నారు.

(సం) టి. భాస్కరరావు.
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు
కోరుకొండ.

నవభారత నిర్మాణానికి సర్దార్ పటేల్ సేవలు

జయంత్యుత్సవాల సందర్భంగా జాతి జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 31— నవభారత నిర్మాతలలో ఒకరైన సర్దార్ వల్లభాయ్ పటేల్ శతజయంతి సందర్భంగా దేశం యావత్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించింది.

పటేల్ జన్మస్థలమైన నడియాడ్‌లో ఆయన స్మారక తపాలా బిళ్ళ విడుదల, కంఠేశ్వరిలో ఆయన పుస్తకాలు, ఫొటోల ప్రదర్శన, గాంధీనగర్‌లో పటేల్ పేరులో వ్యవసాయ మ్యూజియం ఏర్పాటులో, ఏడాదిగా జరుగుతున్న జయంత్యుత్సవాలు ముగిశాయి.

శ్రీ పటేల్ సహచరులు పలువురికి సన్మానాలు కూడా జరిగాయి.

దేశ మంతటా వివిధచోట్ల జరిగిన సభలలో పలువురు వక్తలు, స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశ సమగ్రతకు పటేల్ నిర్వహించిన పాత్రను శ్లాఘించారు.

బలమైన, సమగ్రమైన దేశ నిర్మాణానికి క్రమశిక్షణలో అంకితం కావడమే శ్రీ పటేల్‌ను గౌరవించడమని ఢిల్లీలో జరిగిన సభలో శ్రీమతి గాంధీ ఉద్ఘాటించారు.

గ్రామాల పునరుజ్జీవన కార్యక్రమంలో దాదాపుగా నిమిషం లేకుండా సహకరించవలసిందిగా శ్రీమతి గాంధీ, దేశంలోని బాలియవాదులకు విజ్ఞప్తి చేశారు.

పటేల్ జయంత్యుత్సవాల ముగింపు సమావేశంలో అమె ప్రసంగించారు.

రాబోయే అమె శ్రీ పటేల్ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సర్వశ్రీ జగజీవన్‌రామ్, ఎస్.డి. శర్మ, ఉమాశంకర్‌దీక్షిత్, వి.సి. శుక్లా, ప్రకాశ్ వీర్‌శాస్త్రి పాల్గొన్నారు.

దేశసమైక్యతకు పటేల్ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 31— దేశ స్వాతంత్ర్యానికి ఫాసిస్ట్ శక్తుల నుంచి వున్న ప్రమాదం దృష్ట్యా యావత్తరం అప్రమత్తతతో వ్యవహరించాలని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ నేటి రాత్రి ఇక్కడి హెచ్చరించారు.

సర్దార్‌పటేల్ శత జయంత్యుత్సవాల సందర్భం అధ్యక్షతన నేడిక్కడ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. జనిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ యాదవ్ ప్రసంగిస్తూ, సర్దార్ పటేల్ అందరికి ఆదర్శంగా వుండాలని, సర్దార్ జీవితం నేటి భారతీయులను ఉత్తేజితులను చేయాలని అన్నారు.

శతజయంతిసందర్భంగా తంతి, తపాలా శాఖ ముద్రించిన సర్దార్ పటేల్ తపాలా బిళ్ళలను శ్రీ యాదవ్ విడుదల చేశారు.

మాడీ శాసన-సభ్యుడు శ్రీ కె.పీతయ్య గుప్త స్వాగతం చెప్పారు.

సంగ్రులు సర్వశ్రీ టి. అంజయ్య, పి. జనిరెడ్డి, చొక్కారావు, ఎం. వి. కృష్ణారావు వందిత్ నరేంద్రజీ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పంచాయతీరాజ్ విధానమే శరణ్యం

(1 వ పేజీ తరువాయి)

కర్రలుతమ విధులు సమర్థంగా నిర్వహించేందుకు తగినన్ని అధికారాలు లేవని ఆరోపించడంవల్ల ప్రయోజనం లేదని శ్రీ వెంగళరావు అన్నారు.

ఎవరో వారికి అధికారాలు ఇవ్వరని, వారు మంచి పనులు చేసి, ప్రజలలో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా తామే అధికారాలు పొందాలని ఆయన అన్నారు.

కనుక పంచాయతీరాజ్ వ్యవస్థ పాత వైభవాన్ని పునరుద్ధరించి, దానికి స్వార్థపరశకుం దాదను లొంగిందవలసిన అవసరం వుందని, దాని విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయడానికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు ప్రవేశపెట్టే ప్రతిపాదన వున్నట్లు ఆయన వెల్లడించారు.

ఆశయాలు, సేవాభావం వుండి, ప్రధాని 20 అంశాల ఆర్థిక పథకాన్ని సమర్థంగా అమలుపరచగల వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలలోనికి రావాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ప్రధాని ఆర్థికపథకం మాత్రమే దేశ స్వరూపాన్ని మార్చగలదన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీరాజ్ రజతోత్సవాలు ఆత్మపరిశీలన చేసుకోడానికి, పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణలో లోటుపాట్లు సరిదిద్దుకొనడానికి అవకాశం కల్పించాలన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలలో అనవసరమైన నిబ్బంది వున్న విషయం ఆయన అంగీకరిస్తూ అటువంటి నిబ్బందిని ఇతర శాఖలకు బదిలీచేయాలని వారిని రిజైన్ చేయవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. దీనికోసం నిబ్బంది నియామకం పద్ధతిని సమీక్షించవలసిన అవసరం వుందన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి భవనం కోసం తగిన స్థలం, నిధులు కేటాయించాలన్న శ్రీ యిరిదాడారావు అభ్యర్థనను పరిశీలించగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణ దాస్ తమ అధ్యక్షోపన్యాసంలో, పంచాయతీరాజ్ వ్యవస్థ, రాష్ట్రంలో పటిష్టం కావడానికి శ్రీ వెంగళరావు చేసిన సేవలను ప్రస్తుతించారు.

ఈ వ్యవస్థ దేశంలో విప్లవాత్మకమైన పురోభివృద్ధిని తీసుకువచ్చిందని శ్రీ దాస్ అన్నారు.

రాష్ట్రం మొత్తంమీద 16 వేల గ్రామ పంచాయతీలలో ఈ రజతోత్సవాలు జరుగుతున్నాయని బలహీనవర్గాలు, పేదలకు లక్ష విశేష స్థలాలు ఇచ్చే ప్రతిపాదన వుందని ఆయన తెలిపారు.

(మిగతా 7వ కాలంలో)

హైదరాబాద్‌లో "ఇరవయవ శతాబ్దంలో తెలుగు సాహిత్యం—రచయిత్రుల బోహాదం" అన్న విషయంపై జరిగిన గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రిణి డాక్టర్ సరోజిని మహిషి. సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ గోపాలరెడ్డినికూడా ఫొటోలో చూడవచ్చు

ప్రాంతీయ విభేదాలు విస్మరించి రాష్ట్రాభివృద్ధికి సమైక్య కృషి

రాయలసీమ రాజకీయ సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 31— రాష్ట్ర ప్రజలంతా ప్రాంతీయ విభేదాలు విస్మరించి రాష్ట్రాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయగలరని ముఖ్యమంత్రి శ్రీ జె.వెంగళరావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల్లో స్థానిక జిల్లా పరిషత్ హాలులో జరిగిన రాయలసీమ రాజకీయ సదస్సుకు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, ప్రాంతీయ విభేదాల పరిణామంగా రాష్ట్రం రెండు ఉద్యమాలను ఎదుర్కొన్నందున అభివృద్ధి కుంటుపడిందన్నారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతం పెనుకబడినా విస్మరించకుండా అభివృద్ధిచేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో రెండు, మూడేళ్ళలో ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం పూర్తిగా అమలు పరచగలమని ఆయన చెప్పారు. గోదావరి నదీజలాల వివాదం గురించి ఆయన ప్రస్తావిస్తూ 90 శాతం నీరు సదుపయోగంగా సముద్రంలో కలిసిపోతున్నప్పుడు పదిశాతం నీరు ఉపయోగించుకోవడంలో ఎందుకు తగాదా పడాలని ఆయన ప్రశ్నించారు.

తానే స్వయంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా ముఖ్యమంత్రులను కలుసుకుని, ట్రిబ్యునల్‌ను పోకుండా విభేదాలు పరిష్కరించుకోవాలన్నానని శ్రీ వెంగళరావు తెలిపారు.

ఈ సమస్యపై సమవర్తి ఏడవ తేదీన తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో సమావేశం జరుపనున్నట్లు ఆయన చెప్పారు.

కృష్ణా జలాలకు సంబంధించి, అవార్డు వచ్చినతర్వాత రాయలసీమకు న్యాయంగా రావలసిన నీరు సరఫరా చేయగలమన్నారు.

శ్రీశైలం హైదల్ ప్రాజెక్టును 3, 4 ఏళ్ళలో పూర్తిచేయగలమని ముఖ్యమంత్రి హామీ ఇస్తూ, అక్కడ 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టుకు 20 కోట్లు కేటాయించగలమని చెప్పారు.

రాష్ట్రంలో వరదలవల్ల దెబ్బతిన్న పంటల పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్లనుంచి వివేదికలు కోరామని, వాణిజ్య పంటలకు రెమిషన్ ఇవ్వగలమని ఆయన వెల్లడించారు.

వరదవల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రెండు కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు.

బరైటిస్ గనుల జాతీయం

కడప జిల్లాలో విస్తారంగా లభించే బరైటిస్ గనుల జాతీయం చేయడం జరుగుతుందనిముఖ్యమంత్రివెల్లడించారు.

లెజిస్లేటర్లు, కాంగ్రెసు వాదులు మద్యపానానికి దూరంగా వుండాలని శ్రీ వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

దశలవారీగా మద్యనిషేధం

రాష్ట్రంలో మద్య నిషేధం దశలవారీగా అమలు పరచడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఉన్నదాకిరాదులో మద్యపానం "ఫ్యాషన్"గా వుందని ఆయిన విమర్శించారు.

ఎక్సైజు ఆదాయం 62 కోట్ల నుంచి 82 కోట్లకు పెరిగినప్పటికీ మద్యపానం వల్ల పెక్కు కుటుంబాలు నాశన మవుతున్నయన్నారు.

సదస్సుకు పి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహ్మాన్ స్వాగతం చెప్పారు.

శ్రీ పెందేకంటి వెంకటసుబ్బయ్య ప్రతినిధులను పరిచయం చేశారు.

సదస్సుకు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతు ప్రకటిస్తూ సదస్సు తీర్మానం ఆమోదించింది.

ఆసుపత్రిలో సూపర్‌బజార్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 31 ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సలహా సంఘం చిన్న కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి అధ్యక్షతన సమావేశమై, ఆసుపత్రిలో రోగులు చెంత వచ్చే వారి సౌకర్యార్థం సత్రం, వంటశాల నిర్మించాలని నిర్ణయించింది.

అలాగే ఆసుపత్రి ఆవరణలో చిన్న సూపర్‌బజార్ నెలకొల్పాలని కూడా సమావేశం నిర్ణయించింది.

అడ్మినిస్ట్రేటివియన్, ఎన్ఎస్ట్ బోస్టులు భర్తీ చేయకపోవడం పట్ల సమావేశంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

భారత జట్టుకు కెప్టెన్‌గా శ్రీ బేడీ

వాగపూర్, అక్టోబరు 31— శ్రీలంక జట్టుకు, దినస్ ధారత మధ్య జరిగే మొదటి రెండు టెస్టు పోటీలలో భారత జట్టుకు కెప్టెన్‌గా బిషన్‌సింగ్ బేడి నియమించబడ్డారు.

క్రికెట్ కంట్రోల్ బోర్డు గౌరవకార్యదర్శి శ్రీ గులాం అహమద్ ఈ నియామకాన్ని ప్రకటించారు.

34 గ్రామాల విద్యుదీకరణకు 'హర్యానా పద్ధతి' పథకం

—వరంగల్లు జిల్లాలో అమలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, నవంబరు 1— జిల్లాలోని 34 గ్రామాలకు "హర్యానా పద్ధతి" పథకం ద్వారా 11 వేల వోల్టుల హైటెన్షన్, ట్రాన్స్‌ఫార్మర్లను నిలపడానికి రెండుపోల్‌లను వేసే పద్ధతిద్వారా కొనసాగిస్తున్నామని. గ్రామంలోకి ఎల్. టి. లైన్లను తీసుకు వెళ్ళడం, ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం వంటి కార్యక్రమాలను ఇతర పథకాలకింద నిర్వహిస్తున్నామని. ఈ పథకం వచ్చే డిసెంబరు అఖరులోగా పూర్తిచేసి 34 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తామని వరంగల్లు సర్కిల్ అపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎం. సత్యనారాయణ వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాలలో విద్యుదీకరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి అదు సూత్రాల పథకంకింద కేంద్రప్రభుత్వం ప్రత్యేక సహాయాన్ని అందచేస్తున్నదని ఆయన వివరించారు.

వరంగల్లు జిల్లాలో స్కూరీల్లోని గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఆర్థిక సహాయంతో మూడుపథకాలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.

ఇవికాక మరి అయిదు పథకాలు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ పరిశీలనలో వున్నాయని ఇంజనీరు వెల్లడించారు.

ఈ సంవత్సరాంతంలో వరంగల్లు జిల్లాలో 52.2 శాతం విద్యుదీకరణ జరిగినది. ప్రస్తుతం ఏవి జరుగుతున్నవి పథకాలు పూర్తి అయినప్పుడు 55 శాతం జరిగినట్టు భావించవచ్చు.

బావులక్రింద మోటలు నీటిలో ఎలక్ట్రిక్ పంపు పెట్టి ద్వారా డుక్తి కోసం ఏదో ఒక పంటను పండించడం ఈ జిల్లాలో పరిపాటి. అధికాహారోత్పత్తికి నీరు, విద్యుచ్ఛక్తి ప్రముఖ పాత్ర వహిస్తాయి.

బీడీకూలీలో పోరాటం కొనసాగింపు

మృతుల సంఖ్య వెయ్యికి పెరుగుదల

బీడీకూలీ, నవంబరు 1— బీడీకూలీలో మరొక యుద్ధ విరమణ ఒప్పందం కుదిరి నప్పటికి గత రాత్రి రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య పోరాటం కొనసాగింది.

కొత్త యుద్ధ విరమణ ఒప్పందం గత రాత్రి 8-30 గంటలకు అమలుజరగవలసి వుంది కాని, ఆ తర్వాత కూడా రాకెట్లు, మరతుపాకుల ప్రేలుళ్ళు వినవచ్చాయి.

విన్న కనీసం 32 మృతదేహాలు దొరికాయి. దీనితో గత రెండునెలలకాలంలో మరణించినవారి సంఖ్య వెయ్యికి పెరిగినది.

ఇది ఇలావుండగా యుద్ధ విరమణ ఉల్లంఘనలకు అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి కామిలీ బామోన్‌కు చెందిన నేషనల్ లిబరల్ పార్టీదే బాధ్యత అని ప్రధాని పటేల్ కాదు అరోపించారు.

జనరల్ ఫ్రాంకో ఆరోగ్య పరిస్థితి

మాడ్రిడ్, అక్టోబరు 31— స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో చిన్న ప్రేగులు పండించిన వ్యాధితో బాధపడుతున్నట్లు ఆయనను పరీక్షిస్తున్న వైద్యులు నేటి రాత్రి ప్రకటించారు.

బలహీనవర్గాల బాధలపట్ల పార్లమెంటుల అవగాహన

ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం పరిరక్షణకు అవసరమని శ్రీ కె. రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 1—పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కాపాడడానికి, సమాజంలోని అత్యంత దీనాతి దీన వర్గాల బాధలను పార్లమెంట్లు సక్రమంగా గ్రహించి వర గ్రహించడం అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక లక్షణాలకు భంగం కలిగించకుండా, తమ పరిస్థితులను, అవసరాలకు తగినట్టుగా తమ పరిపాలనా వ్యవస్థను ప్రతిదేశం రూపొందించుకోవాలని శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రజలకొరకే ప్రజల ప్రభుత్వాన్ని నిర్వహించడమనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్య ముఖ్యలక్షణం అని. అది చెప్పుచెయ్యటంలో అన్నంతరాలు. ప్రత్యేకించి ఏదో ఒక తరహా పద్ధతులను పట్టుకు వ్రాయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

ప్రతిపక్షం పార్టీ కేవలం వ్యతిరేకించడమే కాదని బ్రిటిష్ ప్రతినిధి వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

ప్రభుత్వాలు ప్రజలకు, పార్లమెంటుకు జవాబుదారీగా వుండవలసి వుంటుందన్న దానికి సంశయం లేదనీ, అయితే, మెజారిటీ నిర్ణయాలను, "టూల్ మెజారిటీ" పరిపాలనగా తోసిపుచ్చరాదని ఆయన అన్నారు. ఆ మెజారిటీయే, దేశంలోని ప్రజలలో మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు రాజ్యాంగేతరమైన పద్ధతులను పాల్పడరాదనీ, వారలా చేయడం పార్లమెంటరీ వ్యవస్థకు తీవ్ర ప్రమాదం కల్పించడమేకాక, పార్లమెంటు గౌరవానికే భంగకరం కాగలదని ఆయన వివరించారు.

అనుభవజ్ఞ పార్లమెంటేరియన్‌గా మాట్లాడుతూ "హాయింట్ ఆఫ్ అర్డర్లతో" వెచ్చించే సమయం, చర్చించే విషయాలకు ఏమాత్రం సంబంధం లేనట్టిదని ఆయన అన్నారు.

దారియ, రాష్ట్రాస్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నికైనవాటికి ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారు.

1973-74 సంవత్సరానికి జాతీయ స్థాయిలో, తూర్పు గోదావరి జిల్లాలోని నల్లాడు పంచాయతీకి ఉత్తమ అవార్డు లభించగా, రాష్ట్రస్థాయిలో కృష్ణాజిల్లాలోని గుడ్రపాకకు అవార్డు లభించింది.

జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డులను పంచాయతీరాజ్ మంత్రి ప్రదేశ పెట్టారు.

పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ టి. నాగరత్నం ఉత్తమ గ్రామ పంచాయతీల కార్యకలాపాలనివేదికలను పవర్పాయింటు ద్వారా ప్రదర్శించారు. పంచాయతీలను పరిచయం చేశారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. సేన్ వందన సమర్పణ చేశారు.

తర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

13 మంది సభ్యులతో కూడిన భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ రఘురామయ్య, పార్లమెంటు అధికారానికి, గౌరవానికి పర్యవసిన ముప్పు ఆనే అంశంపై చర్చలో పాల్గొంటూ పై విధంగా అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక లక్షణాలకు భంగం కలిగించకుండా, తమ పరిస్థితులను, అవసరాలకు తగినట్టుగా తమ పరిపాలనా వ్యవస్థను ప్రతిదేశం రూపొందించుకోవాలని శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రజలకొరకే ప్రజల ప్రభుత్వాన్ని నిర్వహించడమనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్య ముఖ్యలక్షణం అని. అది చెప్పుచెయ్యటంలో అన్నంతరాలు. ప్రత్యేకించి ఏదో ఒక తరహా పద్ధతులను పట్టుకు వ్రాయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

ప్రతిపక్షం పార్టీ కేవలం వ్యతిరేకించడమే కాదని బ్రిటిష్ ప్రతినిధి వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

ప్రభుత్వాలు ప్రజలకు, పార్లమెంటుకు జవాబుదారీగా వుండవలసి వుంటుందన్న దానికి సంశయం లేదనీ, అయితే, మెజారిటీ నిర్ణయాలను, "టూల్ మెజారిటీ" పరిపాలనగా తోసిపుచ్చరాదని ఆయన అన్నారు. ఆ మెజారిటీయే, దేశంలోని ప్రజలలో మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు రాజ్యాంగేతరమైన పద్ధతులను పాల్పడరాదనీ, వారలా చేయడం పార్లమెంటరీ వ్యవస్థకు తీవ్ర ప్రమాదం కల్పించడమేకాక, పార్లమెంటు గౌరవానికే భంగకరం కాగలదని ఆయన వివరించారు.

అనుభవజ్ఞ పార్లమెంటేరియన్‌గా మాట్లాడుతూ "హాయింట్ ఆఫ్ అర్డర్లతో" వెచ్చించే సమయం, చర్చించే విషయాలకు ఏమాత్రం సంబంధం లేనట్టిదని ఆయన అన్నారు.

భారతదేశంవంటి వర్ధమాన దేశాలలో పార్లమెంటు సంవత్సరంలో దాదాపుగా 9 నెలలు సమావేశమౌతుంటాయని, తత్ఫలితంగా మంత్రి పదవులలోనివారు పరిపాలనా దాధ్యతలు నిర్వహించడానికి తీరిక దొరకదని ఆయన అన్నారు.

తత్ఫలితంగా, దైనందిన పరిపాలనా వ్యవహారాలు అధికార యంత్రాంగమే చూసుకోవలసివస్తున్నదని అందుచేత రెజిస్టెటివ్ ఎక్షుల కంటే వినియోగించే సమయాన్ని తగ్గించాలని ఆయన సూచించారు.

రాజధానిలో పేదలకు సబ్సిడీ రేట్లపై పాల సరఫరా

(3 వ కాలం తరువాయి)

హైదరాబాద్, నవంబరు 1— మురికివాడలలో నివసించే పేదలకు సబ్సిడీ రేట్లపై పాలను సరఫరాచేసే పథకానికి గ్రామీణాభివృద్ధి, ఏకసంవర్గక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

లీటరు రూపాయి రేటు చొప్పున, కుటుంబానికి ఆర్డినరీ పాలు రోజూ లభ్యంచేసే ఈ పథకం ప్రస్తుతం 20 వాడలలో ప్రవేశ పెట్టబడుతుంది.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ వెంకట్రామారెడ్డి ప్రసంగిస్తూ ఈ సబ్సిడీ పాల సరఫరా పథకాన్ని క్రమంగా జంటనగరాలలో పేదలు నివసించే అన్ని వాడలకు విస్తరింపచేయడం జరుగుతుందని అన్నారు.

గత సంవత్సరం రాష్ట్రంలోనివాడకం దారులకు 608 లక్షల లీటర్ల పాలను, 1900 టన్నుల వెన్నను సరఫరాచేయడం జరిగిందని అన్నారు.

రైతుల నుంచి గత సంవత్సరం 684 లీటర్ల పాలను కొనుగోలు చేయడం జరిగిందని కూడా మంత్రి వెల్లడించారు.

ఈ సంవత్సరం రైతుల నుంచి 825 లక్షల లీటర్ల పాలను సేకరించి, వాడికం దారులకు 740 లక్షల లీటర్లను అమ్మడం పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అయన అన్నారు.

ప్రమాద బ్యాంకు, విదేశాల సహాయ సహకారాలతో తలపెట్టిన పాడి పరిశ్రమాభివృద్ధి పథకాలు పూర్తిగా అమలు జరిగినప్పుడు రాష్ట్రం రోజుకు పాలు అదనంగా లభ్యమవుతుందని చెప్పి మంత్రి అన్నారు.

పశువుల కొనుగోలుకు నాలుగు లక్షల ఋణం

సిరిసిల్ల బ్యాంకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, నవంబరు 1— కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా భూమితనఖా బ్యాంకు పాలకవర్గం సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ జె. జగ్గారావు అధ్యక్షతన జరిగినది.

పాడి పశువుల కొనుగోలు నిమిత్తం సన్నకారు రైతులకు నాలుగు లక్షల రూపాయల మేరకు ఋణాలను వంపిణీ చేయడానికి వీలునిర్ణయించారు. ఇందుకు 80 గ్రామాలను ఎన్నుకున్నారు.

రైతుల గృహాలలోనే ఋణాల పంపిణీ

రైతులు తమ వ్యవసాయావసరాలకు భూమి తనఖా బ్యాంకు ఇచ్చే ఋణాలను బ్యాంకు చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా నేటినుంచి రైతుల గ్రామాలలోనే బ్యాంకు అధికారులు వెళ్ళి ఋణాలను దరఖాస్తులు సేకరించి, అవసరమైన ప్రాథమిక తర్వాతలను పూర్తిచేసి, దాదాపు 15.20 రోజులలోగా ఋణ మొత్తాన్ని రైతుల గృహాలలోనే తీసుకువెళ్ళి పంపిణీ చేయడం జరుగుతున్నది.

అదర్శ గ్రామాయ పైన ఈ పద్ధతిని రాష్ట్రంలో మొదటి సారిగా సిరిసిల్ల తాలూకా భూమి తనఖా బ్యాంకులో ఇటీవలనే అధ్యక్షులుగా వచ్చిన యువకులు శ్రీ జగ్గారావు ప్రవేశ పెట్టారు.

గుంటూరులో గంజాయి పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 31— మొన్న సాయంత్రం గుంటూరు పట్టణంలోని నెహ్రూ నగర్ వాస్తవ్యుడైన తల్వకొల్వి పెదయ్య మరియు రామయ్యను ర

కొవ్వూరు, పోలవరంలో నీటి మునిగిన బసంగి

విస్సాకోడేరు సమితిలో మరింతగా నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, నవంబరు 1— పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం, కొవ్వూరు తాలూకాలలో విపరీతంగా వర్షాలు కురవడం వలన బసంగి, బుడమ దుస్థితి నీట మునిగిపోయినది.

మరి తెలిపిలేని వర్షాలవలన పశువులకు కూడా ఇబ్బంది కలుగుతున్నది.

పరిచేలకు తెగుళ్ళువచ్చి అపారంగా నష్టం వాటిల్లినది.

రైతులు దరింపరాని బాధ పడుతున్నారు.

ప్రపంచ బ్యాంకు బృందానికి చెందిన పర్వతశ్రీ నార్డెన్, తెరాసి, జెర్డ్, బోయిట్ మొన్నకొయ్యలగూడెం సమితికి చెందిన లక్ష్మీపురం నివభారత కంపెనీలో పర్యటనం జరిపారు.

పంటలను వారు పరిశీలించారు.

సమావేశంలో శ్రీయుతులు అల్లూరి సర్వారాయుడు, పొలాచేటి సూర్యచంద్రరావు, వి. రంగయ్యనాయుడు, శ్రీ రాజారావు శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

విస్సాకోడేరు సమితిలో నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబరు 1— పశ్చిమ గోదావరి జిల్లా విస్సాకోడేరు సమితి అర్వ్ జిల్లా శ్రీ యస్.కరాజు పంకరరావుదాజు ఈ కింది వివరాలు తెలియజేశారు:

"విస్సాకోడేరు సమితిలో కురిసిన రెండు నెలలుగా ఎడతెరపిలేకుండా పడుతున్న వర్షాలవల్ల పరిస్థితికి తీవ్రమైన నష్టం వాటిల్లినది.

మునుగు ప్రాంతాలైన అనాకోడేరు, ఎల్.జి. పాలు, కొమరాడ, దిబ్బసుద్రు, యనమదుద్రు, తాడేరు, బేతపూడి గ్రామాలలోగల పరివంటు అంతా దాదాపు నీట మునిగివున్నది.

కుండపోతగా పడుతున్న వర్షంవల్ల సమితిలోని అన్ని గ్రామాలలోను అన్ని రకాల పరివంటకు తీవ్రమైన నష్టం కలిగింది. సమితిలో సేద్యం చేసిన 50 వేల ఎకరాల విస్తీర్ణంలోని 40 వేల ఎకరాల పంట ఈ దెబ్బకు గురయినది.

సుమారు 15 వేల ఎకరాలలో మాపాయికి 15 వేలకు పంట, బాగా చేతికి రాదు. మిగిలిన ప్రాంతాలలో మాపాయికి 45 వేలకు మించి రైతుకూలి, పనికి తీసుకువెళ్లగలిగిపోయిన భారీ వర్షాలవల్ల, కోసినవరి పంట నూర్చుళ్ళలో ప్రకృతి విజృంభించి కళ్లాలలోనే అపార నష్టం కలగజేయడంవల్ల చేలలో పండి తీవ్ర నష్టానికి గురయి 'చేలో' చెడిపంట చేరి అపాయస్థితికి దిగజారిపోవడం జరిగినది.

ఈ వర్షాల వల్ల ఆశించిన మొత్తం ఉత్పత్తిలో 20 వేల టన్నుల ధాన్యం చేతికి దక్కకుండా పోయినది. అంటే ఆశించిన మొత్తం ఉత్పత్తిలో నష్టం 40 శాతం వుండుంది.

1959లో వచ్చిన తుఫాను కంటె ఈ అధిక వర్షాలు ఓరావహమై అన్ని తరగతుల వారిని తీవ్రనష్టాలపాలు పడిదోశాయి."

ఎం. ఎల్. సి. ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబరు 1— తాడేపల్లిగూడెం మండలి సభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి ఇటీవల భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు తాలూకాలలో పర్యటించి రైతుల పరిస్థితులను పరిశీలించి ఈ కింది వివరాలు తెలియజేశారు:

"ఇటీవల రెండు నెలలుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల పోలాలలోని పంట దాదాపు నష్టమైపోయినది.

కొల్లేటి లోపల గ్రామాలయిన అకివీడు, తణ్ణీరుపురం, గుమ్మలూరు, అప్పారావుపేట, కొళ్ళపర్రు, చినకాపవరం, పెద కాపవరం, కొవ్విడి, బాపాయిపాలెం, దానమిల్లి, అడవికొలను, నిండ్రకొలను మొదలయిన గ్రామాలలో, సముద్రతీర ప్రాంతాలయిన కల్లిపూడి, పాతపాడు రేక మొదలయిన గ్రామాలలో కొత్తగా నిర్మించబడిన 90 ఆయకట్టులలోని 'పన్నూరి', 'జయ' వరి వంగడాలు పూర్తిగా నీటమునిగి వున్నాయి.

కొల్లేటి ప్రాంతాల వరదనీరు పూర్తిగా తగ్గడానికి ఇంకా వర్షాలు లేకపోతే నెలరోజులు పడుతుంది.

వర్గీకృత ప్రకటన

బావలెను

మంచిజీతం పరిచయిత్తరోకార్యములలో టెక్నికల్ గాడ్జెట్లుగా పనిచేయుటకు మాజీ సైనికులు కావలెను. స్వయముగా సంప్రతించండి. డైరెక్టర్, ఇండస్ట్రియల్ టెక్నికల్ అడ్వైజర్ సర్వీస్. C/o హోటల్ ద్వారకా, రూమ్ నెం: 13, హైదరాబాదు-4. (ఆదివారం 11-00 నుండి సాయంత్రము 5-00 గంటలు.)

శారదానదిలో బోటు ప్రమాదం

నల్గురి మృతి: పలువురి జాడ తెలియని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 1— యల మంచిలికి నాలుమైళ్ళ దూరంలో మెలిపాక వద్ద శారదా నదిలో గత బుధవారంనాడు ఒక పడవ మునిగిపోగా పెక్కుమంది జాడ తెలియడంలేదు.

ఆ పడవలో 20 నుండి 30 మంది వరకు ప్రయాణం చేస్తున్నారని, నల్గురు చనిపోయినట్లు తెలిసిందని, అయితే నిన్నటికి రెండు మృతదేహాలు మాత్రమే దొరికాయని విశాఖపట్నం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

అయన ఇంకా ఈ క్రింది వివరాలు అందచేశారు:

మెలిపాకలో మహత్తరమైన ఉత్సవం జరిగింది. ఆ ఉత్సవానికి వెళ్ళిన యాత్రికులు తిరిగి రాజమండ్రి శారదా నది దాటవలసివచ్చింది. అప్పటికే చీకటి పడడంతో ఏడెప పరంగు లారీని తీసుకొనిరావడానికి అంగీకరించలేదట. అయినా ప్రయాణీకులు పడవ ఎక్కి దాన్ని వదిలారు. అది నది మధ్యలోకి రాగానే నది పొంగడం ప్రారంభించింది. ఆ నది ఉరవడికి పడవ బోల్లాకొట్టింది. ఆ పడవలో ఎంతమంది ప్రయాణీకులు వున్నారో, ఎంతమంది మరణించినదీ స్పష్టంగా తెలియరాలేదు. కొంతమంది ప్రయాణీకులు ఈదుకొని ఒడ్డుకు చేరినట్లు తెలుస్తున్నది.

అదుగుదు సబ్-ఇన్స్పెక్టర్లు తమ సిబ్బందితో సహా మృతదేహాల కొరకు గాలింపు కొనసాగిస్తున్నారు.

వ్యాధులకు ద్రోహదం చేస్తున్న ఎరువులు

కాకినాడ ప్రకృతిచికిత్సాలయం వార్షికోత్సవంలో శ్రీ మూర్తిరాజు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 1— శ్రీ చోడే అప్పారావు ప్రకృతి చికిత్సాలయం వార్షికోత్సవం ఇటీవల స్థానిక టౌన్‌హాల్లో శ్రీ. ఆర్. వి. కె. లైబ్రరీ హాల్‌లో జరిగినది.

సభకు మాజీ మంత్రి శ్రీ సి.హెచ్. వి. వి. మూర్తిరాజు అధ్యక్షత వహిస్తూ, కృత్రిమ ఆహారం, ఎరువుల వాడికవలన అనేక వ్యాధులు వస్తున్నాయని హెచ్చరించారు.

సర్వోదయ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ మాట్లాడుతూ, ప్రకృతి చికిత్స దేశ వ్యాప్తంగా ఇంటింటా ప్రవేశ పెట్టడానికి పెద్ద పెట్టున ఉద్యమం కొనసాగవలెనని సూచించారు.

కళాప్రవీణులు శ్రీ సి.హెచ్. ధనుమూర్తి తొట్టి వైద్యంవిశిష్టతను వివరీకరించారు.

శ్రీ వి. వెంకటరావు, శ్రీ సత్తిరాజు కూడా మాట్లాడారు.

విశాఖలో ఉత్తమ పంచాయతీగా రేవిడికి అవార్డు

విశాఖపట్నం, నవంబరు 1— విశాఖ జిల్లాలో ఉత్తమ పంచాయతీ అవార్డు భీమునిపట్నం పంచాయతీసమితిలోని రేవిడి గ్రామ పంచాయతీకి, ద్వితీయ బహుమతి భోగాపురం సమితిలోని తొన్నాడ గ్రామ పంచాయతీకి లభించినట్లు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. బాలకృష్ణమూర్తి తెలియజేశారు.

వీ. ఆర్. కె. ప్రసాద్ హాజరయినారు. మార్కెటింగ్ వ్యవహారాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దనుంజయు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

నేలపాలైపోయిన సిద్ధాన్నం

అనకాపల్లి, నవంబరు 1— తూర్పు గోదావరి జిల్లా అనకాపల్లి ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీవర్షాల వలన కొత్తగా కొనిన వరిపంట ఎండుకూ పనికిరాని స్థితిలో వున్నది. పంటకు సిద్ధంగా వున్న పంట మునిగిపోయి పంట దాంపరకు దెబ్బతిన్నది.

లేపి ధాన్యం తగింపువల్ల, ఎరువులు, పురుగు మందుల ధరలు తగ్గకపోవడం చేత రైతుకు వ్యవసాయం నష్టదాయకంగా తయారైనది.

లేపి ధాన్యం రేటుకుతప్పక పెంచవలెనని తాలూకా రైతుసంఘం కార్యదర్శి, అనకాపల్లి రైతుసంఘం అధ్యక్షులు శ్రీ సత్తి హనుమంతరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం మార్కెట్టు అభివృద్ధికి 5 లక్షలు

ప్రభుత్వం కేటాయించినట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, నవంబరు 1— ఖమ్మం మార్కెట్టు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కేంద్ర సహాయంప్రకారం అయిదు లక్షల రూపాయలను కేటాయించినట్లు రాష్ట్ర మార్కెటింగ్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల ఇక్కడ జరిగిన సభలో తెలిపారు.

జిల్లాలో ప్రతి మార్కెట్‌ను క్రమబద్ధం చేయడానికి ఒక మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నదని ఆయన మార్కెట్ కమిటీని కోరారు. మార్కెట్ యార్డులో ఖాళీ తీసుకున్న వర్తకులు గిడ్డంగులు మరాణాలు నిర్మించుకొనడానికి ఋణ సహాయం కొరకు వాణిజ్య బ్యాంకులలో సంప్రతించాలని వారికి ఆయన సూచించారు.

లాభిత మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వీరయ్య మంత్రికి స్వాగతం చెప్పారు.

సభకు ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి. ఏ. ఆర్. కె. ప్రసాద్ హాజరయినారు. మార్కెటింగ్ వ్యవహారాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దనుంజయు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

కర్నూలులో ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం: వర్షంవల్ల ఊరేగింపుకు, సభకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 1— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ ఉండ్రాజవరపు జయరామ్, సి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరభద్ర దేవి వెంకటనారాయణ ప్రభృతులకు బ్రహ్మాండంగా స్వాగతం ఇచ్చడానికి వారం రోజులుగా చేసిన ఏర్పాట్లు మొన్న ఆకస్మికంగా బండబోతగా వర్షం పడడంతో ఊరేగింపుకు అంతరాయం కలిగింది.

చేలు బాడవుగల ఊరేగింపుమార్గ మధ్యంలో వర్షం ఆకస్మికంగా వర్షం పడింది. కనీ ఊరేగింపులో అందంగా అలంకరించిన బండెలు, గుర్రాలు కూడా వున్నాయి. పురాతన హాళాలను చిత్రాలూ అలంకరించిన 14 లారీలు కూడా ఊరేగింపులో వున్నాయి. ఇలా ఎంతో స్వాగతం కుర్నూలు పట్టణంలో మొన్నెన్నడూ ఎవరికీ జరగలేదని అంటున్నారు. పట్టణంలో వేల ఆర్చీలు నెలకొల్పారు. పట్టణమంతా దీపాలతో అలంకరించారు. ఇలాంటి ఏర్పాట్లు కడచిన 30 ఏళ్ళలో ఎప్పుడూ జరగలేదని ప్రజలు చెప్పుకుంటున్నారు.

బహిరంగ సభను సుమారు 25 హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేశారు. కాని వర్షం ఎక్కువ వల్ల బహిరంగసభ జరగలేదు. లక్షలాదిగా అయినలోటు నీరు నిలిచింది.

చేలకు ఇళ్ళస్థలాలను పట్టాల పంపిణీ

ప్రభుత్వ ఆతిథ్య భవనంవద్ద కర్నూలు, ఆత్మకూరు తాలూకాలకు చెందిన నిరుపేదలు 336 మందికి ఇళ్ళస్థలాలు, 225 మందికి భూములకు పట్టాల పంపిణీ చేశారు. పాడి గేదెలు కొనుగోలు చేయడానికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున 19 మందికి మార్కెటింగ్ ఋణాలను కూడా ముఖ్యమంత్రి పంపిణీచేశారు.

వచ్చింది! క్రొత్తగా

విజయ్ 24-24-0

ఇస్తుంది మీకు పుట్లకొలది పంట

మన రాష్ట్రంలోని నేలల్లో భాస్వర లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రాబట్టాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితోపాటు హెచ్చు మోతాదుల్లో భాస్వరపు ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశ పెట్టింది.

విజయ్ 24-24-0 నత్రజని, యూరియా, అమ్మోనియా భాస్వరాలు కలిగివున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లోఉంది. భాస్వరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 వరిపైరుకు తక్కువ కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్ని విధాల తగిన ఎరువు.



విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.

విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.

మీ హితుడు
స్నేహితుడు
విజయ్

VIJAY
MADRAS FERTILIZERS

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మద్రాస్ 600 068

కుంభవృష్టివల్ల రాష్ట్రంలో పశువులకు అంటువ్యాధి

—నివారణకు పశువైద్య నిపుణుల సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుంభవృష్టి పశువులకు ఒక రకం తీవ్ర వ్యాధి రావడానికి, ముఖ్యంగా బర్రెలకు సర్రా లేక "కుందేలువిర్రి" అనే వ్యాధి రావడానికిగూడా కారణం అయింది. కృష్ణా, విశాఖ, గుంటూరు జిల్లాలలోను, వాటి చేరువులోని ప్రాంతాలలోను ఇది అంటువ్యాధి రూపందాల్చి, ఫలా బర్రెల మరణాలకు కారణం అయిందని వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టరు జి. వెంకటరత్నం చెప్పారు.

నిలవచేరిన నీటిలోను, తేమ పరిస్థితులలోను, పశువులకు సంబంధించిన చెల్లాచెదరం, పేడ సరిగా అడుగల పారవేయకపోవడంవల్ల ఒకరకం ఈగలు విపరీతంగా పుట్టి, వాటిద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తున్నది.

తమ నివాసాలను, పశువుల కొట్టాలను శుభ్రంగాను, పొడిగాను ఉంచుకోవలసిందిగాను, చెల్లా చెదరాలను తొలగించడం ద్వారాను, నీటిమడుగులపై కిరోసిన్ చల్లడంవంటి పారిశుద్ధ్య, కార్యక్రమాలద్వారాను ఈ రకం ఈగలు అధికం కాకుండా నిరోధించవలసిందిగాను కర్షకులకు డాక్టరు వెంకటరత్నం సలహా యిచ్చారు.

ఈ వ్యాధి వచ్చిన పశువులు శరీర ఉష్ణోగ్రం ఆకస్మికంగా అధికం అవుతుంది; అతిస్వల్ప వ్యవధిలో వాటి వెనుక కాళ్ళకు పక్షవాతం వస్తుంది; ఈ వ్యాధి వచ్చే కొన్ని పశువులకు కడుపు గుండ్రగా తిరిగి, మూర్ఛలు వస్తాయి. ఆ తర్వాత అవి మరణిస్తాయి.

ఈ వ్యాధి చికిత్సకు "ఆంట్రిసైడ్" (బసిలిన్) అనే మందు చక్కగా ఉపయోగపడుతుంది. పశువులకు వచ్చే ఈ వ్యాధిని తగ్గించడానికే కాక, 4-6 నెలలో ఇది తిరిగి రాకుండా నిరోధించడానికికూడా ఈ మందు ఉపయోగపడుతుంది. కొన్ని ప్రాంతాలలో ఈ మందు దొరకడం లేదని తెలుస్తున్నది. దీనికి బదులుగా పొటాషియంను లేదా సోడియం అంటిమొని టంటి వాటిని పశువుల నరాలలోకి ఇచ్చే ఇంజెక్షన్‌గా వాడవచ్చు. ఈ వ్యాధి చికిత్కై తమకు చేరువలోని పశువుల డాక్టరును కలుసుకోవలసిందని, డాక్టరు వెంకటరత్నం కర్షకులకు సలహా యిచ్చారు.



వారాసులో ఆంధ్ర బ్యాంకు బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న చెయిర్మన్ శ్రీ కె. నారాయణ్, వేదికపై శ్రీయుతులు ఎన్. జనార్దనరెడ్డి (ఎం. పి.), డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. నాగరాజన్, కె. ఎల్. ఎన్. ప్రసాద్ (ఎం. పి.), ఎ. ఎస్. శ్రీనివాసరావు, హర్షన్ లాల్, ఆర్. సురేంద్రరెడ్డి, ప్రారంభకులు ఎన్. బాలకృష్ణారెడ్డి, ఎం. అంకినీడు (ఎం. పి.), టి. ఆర్. శివరామన్, పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.)లను ఫొటోలో చూడవచ్చు.

కాంగ్రెసు ఆధ్వర్యాన నవంబరు ఏడున ప్రజా ప్రదర్శన

విజయవంతం చేయాలని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 1 — నవంబరు ఏడవ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజాప్రదర్శనలో చేరవలసిందిగా ఆహ్వాన సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, ప్రజా ప్రదర్శనలో పాల్గొనాలని భారత కమ్యూనిస్టు పార్టి రాష్ట్ర విభాగం నిర్ణయించింది. ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థించే వారంతా ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిన్న ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ మేరకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దాంగే రాజేశ్వరరావు కలిసి బహిరంగసభలో ప్రసంగించే ఎరిణాకులం ఎల్లి కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది.

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం సత్వరం అమలు జరగడానికి, దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులను, సామ్రాజ్యవాదం మరియు ఎదుర్కొనడానికి కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ఐక్య అత్యవసరమని కార్యవర్గం నొక్కి చెప్పింది.

వార్షిక బేధాల ప్రమేయం లేకుండా, పారిశ్రామిక వ్యవసాయక కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు వేల సంఖ్యలో పాల్గొని, ప్రదర్శనను, సభను, విజయవంతం చేయవలసిందిగా ఆ ప్రకటనలో రాష్ట్రంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పరస్పర సహకారంద్వారాను, సమిష్టి కృషి ద్వారాను కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రధాని 20 అంశాల కార్యక్రమానికి మద్దతుగా జరుగుతున్న ఈ సమైక్య ప్రదర్శనను విజయవంతం చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

మహిళలకు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 1—ఎడవ తేదీన విజయవాడలో జరిగే ప్రజా ప్రదర్శనలో వేలాదిగా మహిళలు పాల్గొనవలసినదిగా కృష్ణాజిల్లా మహిళా కాంగ్రెసు కన్వీనరు శ్రీమతి చెన్నుపాటి విద్య, విజయవాడ పట్టణ కాంగ్రెసు కన్వీనరు శ్రీమతి కొత్త రత్నమాలం నేడొక సంయుక్త ప్రకటనలో మహిళలకు విజ్ఞప్తి చేశారు.

లేబరు వెల్ఫేరు ఆఫీసరు కావలెను

అతి పెద్దదైన ఒక పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ రూల్సు యొక్క 76-A రూలు ప్రకారము క్వాలిఫైడ్ లేబర్ వెల్ఫేరు ఆఫీసరు ఒకరు కావలెను. రూల్సుప్రకారం జీతము ఇవ్వబడును. స్త్రీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. రూల్సులో తెలియజేసిన అర్హతలకు అధనంగా అభ్యర్థులు కనీసం మూడు సంవత్సరాలు అనుభవము కలిగి వుండాలి. దరఖాస్తులు 2-12-1975 లోపునటికి లేదా ఆలస్యంగాని దిగువ అడ్రసుకు అందునట్లు పంపాలి.

బాక్సునెం. 1017

C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10

నరములు బలహీనత గలవారికి, పిల్లలు లేనివారికి శుభవార్త!

మా వైద్యశాల ప్రధాన వైద్యులు నాడీ ప్రవీణ, డాక్టర్ ఎన్.ఎస్. రావు గారు ప్రతి నెల ఇండియాలో ప్రధాన పట్టణాలలో క్యాంపు చేయుదురు.

రేపు నెల క్యాంపు: 4వ తేదీ: కర్నూలు: న్యూవుడ్‌లాండ్స్ హోటల్, 5వ తేదీ: నంద్యాల: ద్వారకా లాడ్జి, 6వ తేదీ: కడప: ద్వారకా లాడ్జి, 7వ తేదీ: కాళహస్తి: మదన లాడ్జి; 8వ తేదీ: తిరుపతి: ప్రీమాన్ అనెక్సీ లాడ్జి, 9వ తేదీ: చిత్తూరు: ఎం ఎస్ ఆర్. లాడ్జి, 10వ తేదీ: మదనపల్లి: శ్రీ లాడ్జి, 11వ తేదీ: కదిరి: నాజా లాడ్జి, 12వ తేదీ: అనంతపూర్: బృందావన్ లాడ్జి, కమలా నగర్, 13వ తేదీ: హైదరాబాద్.

నరములబలహీనత, పిల్లలులేకపోవుట, దర్మవ్యాధులు, పిట్టు, సవాయిహస్తు, కండ్లవ్యాధులు, పండ్లవ్యాధులు, తలనొప్పి, కీళ్ళనొప్పులు, ఉబ్బసం, చిక్కిరి వ్యాధి, రక్తప్రసరణ ఎక్కువగుట, ఆనెలు, మొలలు, లోదిష్టారం వాపు మొదలైన రోగాలకు పూర్తి నివారణకు పందులు గలవు.

N.B:— ప్రతి వ్యాధి నాడీపరీక్షలో నిర్ణయింపబడును. నపుంసకత్వ కాలము పూర్తిగా నివారింపబడును. ఆపరేషన్ అక్కర్లేదు. ఫీజు ఫీజు రు. 6/-. ప్రత్యేక మిషనరీ అవసరమైతే రు 2/- అదనం. పందులు వ్యాధినిబట్టి చార్జి చేయబడును.

ఉ॥ 9-00 గంటల నుండి. సా॥ 5-00 గంటలవరకు సంప్రదించవచ్చును.

రా హూన్ ప్రోడక్ట్సు,

హెచ్.ఓ. 6-2-961, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004 ఫోను:38498

SWASTIK

రైళ్ళలో నల్లుల బాధ

మద్రాసు, నవంబరు 1—రైలు పెట్టెలలో స్థిరనివాసం ఏర్పరచుకొని ప్రయాణీకులను వేధించే నల్లుల బాధ తనకు కూడా తప్పలేదని దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ నాల్దానా మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ నల్లులు తన ఆఫీసులోనికి కూడా ప్రవేశించాయని. వీటిని నిర్మూలించడం ఎలాగో తెలియడం లేదని ఆయన అన్నారు.

మొన్న ఇక్కడ అయన జరిపిన విలేకరుల గోష్ఠిలో రెండవ తరగతి పెట్టెలలో సౌకర్యాలులేవని, నల్లుల బాధ ఎక్కువగా వుంటున్నదని ఒక విలేకరి పేర్కొనగా దానికి సమాధానంగా శ్రీ నాల్దానా పై విషయం వెల్లడించారు.

'కార్టెల్స్ ఏర్పాటు అధిక ధరల సంపాదనకు కాదు'

కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ఇండియా ప్రతినిధి శ్రీ ఇంద్రజిత్ గుప్తా వాదం

న్యూఢిల్లీ, నవంబరు 1— వినియోగ దేశాలలో ఎనర్జీ సంక్షోభం తీవ్రం కావడంతో ఇంధన ఉత్పత్తిదార్ల కార్టెల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారన్న అభిప్రాయంతో ప్రతిదానిని చూడకూడదని ఇండియా ప్రతినిధి కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో విన్న ఇక్కడ మాట్లాడుతూ వాదించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రసంగిస్తూ జనుము వంట చాలా కొద్ది ప్రాంతాలకే పరిమితమైనప్పటికీ, ఇండియా, బంగ్లాదేశ్, నేపాల్ దేశాలు జనుము ధరను నిర్ణయించడానికి జనుము రుణం పడిపోవడం అందుకొక ఉదాహరణ అని ఆయన అన్నారు.

కార్టెల్స్ సమస్య ప్రధానంగా పెట్రోలు, పెట్రోలియం ఎగుమతిచేసే దేశాల సంస్థ నుద్దేశించే తర్కించారు. పెట్రోలియం ధరలు పెంచడంవల్ల ఆర్థిక విధానంపై ప్రత్యేకించి వర్తమాన తరుణంలో ఇతర వస్తువుల ధరలు హఠాత్తుగా పెరగకుండా చూచేందుకు హేతుగా, ఉత్పత్తిదారులు, వినియోగదారులతో సమానంగా ఒక రకమైన సంస్థ ఏర్పాటుచేయాలని బ్రిటిష్ ప్రతినిధి సూచించారు.

కెన్యా ప్రతినిధి అరప్ కీనో ప్రసంగిస్తూ పెట్రోలియం ఎగుమతి దేశాలు గరిష్ఠ స్థాయిలో లాభాలు సంపాయించుకోవాలన్న ఉద్దేశంతో వున్నాయని. ధరల పెరుగుదలను పారిశ్రామిక దేశాలు తట్టుకోగలవు. కాని వర్తమాన దేశాలు మాత్రం తమ ఆర్థిక విధానాలను నిర్వహించుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురౌతాయని అన్నారు.

కెనడా ప్రతినిధి ఇ. ఆర్. చెరియర్ మాట్లాడుతూ, పెట్రోలియం ఎగుమతి దేశాలను ఆదర్శంగా పెట్టుకుని. పెట్రోల్ ధర పెంచడంలో కన్జర్వేటివ్ విజయవంతం. అయినందున వివిధ వస్తువుల కార్టెల్స్ ఏర్పాటుకు ప్రయత్నించడం గొప్ప తప్పిదమౌతుంది హెచ్చరించారు.

పెట్రోలు, ఇతర వస్తువుల ధరలు హఠాత్తుగా పెరగకుండా చూచేందుకు హేతుగా, ఉత్పత్తిదారులు, వినియోగదారులతో సమానంగా ఒక రకమైన సంస్థ ఏర్పాటుచేయాలని బ్రిటిష్ ప్రతినిధి సూచించారు.

ఐదవ ప్రణాళికలో 850 వేల కొత్త టెలిఫోన్ల ఏర్పాటు

అహ్మదాబాద్, నవంబరు 1— ఐదవ ప్రణాళికా కాలంలో దేశంలో 850 వేల కొత్త టెలిఫోన్లను ఏర్పాటుచేయడం జరుగుతుందని కమ్యూనికేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్ మహాడియా మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ కొత్త కనెక్షన్లలో కలిసి అయిదవ ప్రణాళికాంతంలో వాటికి దేశంలోని టెలిఫోన్ల సంఖ్య 23 లక్షలకు పెరుగగలదని ఆయన అన్నారు.

అహ్మదాబాద్ నడియాడ్‌ల మధ్య టెలిఫోన్ డయలింగ్ పద్ధతిని ప్రారంభించిన సందర్భంలో శ్రీ మహాడియా ఈ విషయం తెలియచేశారు.

బస్సు ప్రమాదంలో పది మంది మృతి

అహమదాబాద్, నవంబరు 1— ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో ఒక లెవెల్ క్రాసింగువద్ద ఆర్. టి. సి. బస్సు, ఒక లారీ మొన్న ఢీకొన్న సంఘటనలో పది మంది మరణించారు.

ఆకాశవాణి

హైదరాబాద్

సోమవారం, నవంబరు 3

విజయవాడ—

మ॥ 1.30 మ. రఘురామయ్యగారి గానం, 2-10 చిత్రతరంగిణి. సా॥ 7-15 "పిన్ని పిన్ని"—డాక్టరు వి. వెంకటేశ్వరరావుతో సంభాషణ. "మైన మిసమిసా"—వి. సూర్యనారాయణతో సంభాషణ 8-40 "తీక్ష"—పేటి అవస్థితిపై చిన్న నాటిక. 9.15 "సంసారంలో ఉపకారయత్నం"—పూర్ణ హాస్యానందం ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 భక్తిముక్తావళి: వి. శ్రీరామచంద్రుడు. 7-30 చిత్రగీతి. 7-45 ప్రసాదకి నేయాలు. 8.25 ఎం. రమణి: వేణువు. మ॥ 12 05 ఎస్. రాజాపద్మగం: గానం. సా॥ 8.00 మారెళ్ళ శేషరావు: వయోలిన్. మధుకై టి. శ్రీనివాస్: మృదంగం. 9-15 హిందూదూలలో పాదయాత్ర: యక్షాంతస్సిద్ధా 9-30 ముత్తుస్వామి దీక్షితుని కుటుంబ సభ్యులు కూర్చిన వాటలు పాడినవారు: ఎం. ఎస్ పద్మ, కె. శేషగిరి, ఎస్. కె. వెంకటాచారి, కె. మంజేశ్వర్, సమర్పణ: మందాల జగన్నాథరావు.

హైదరాబాద్ — బి

ఉ॥ 9-00 బిస్మిల్లాఖాన్ బృందం: షెహనాయి. సా॥8-05 శోభాగుర్జు: జుమ్మి రసూల్‌బాయి: ఠుమ్రి. 8-35 సుగం సంగీత్: బేగం అక్తర్. కృష్ణాగంగూలి బృందగానం.

యువవాణి: ఉ॥ 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. సా॥ 7-05 నవోదయం అసోసియేషన్ సమర్పించు కార్యక్రమం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 జేవీ గాయత్రి: వీణ. మ॥ 12-00 మధుమంజరి. 1-30 వి. సుబ్బలక్ష్మి: గానం. సా॥7-45 శ్రోతలు కోరిన పాటలు. 8-00 విశాఖపట్టణం ఆర్. ఎం. ఎస్. కళాకేంద్రం సమర్పించు కదంబ కార్యక్రమం.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు: సిహెచ్. జపదగ్ని శర్మ. 7-30 చిత్రాంజలి. 7-45 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గానం. మ॥ 12-05 ఎస్. రంగస్వామి బృందం: నాదస్వరం. 1-10 చిత్రజగత్తు. సా॥7-15 "గోధుమ సాగు—దాని అనుభవం" కర్షకునితో పరిచయం. 7-45 చిత్రమాల.

మద్రాస్—ఎ

ఉ॥ 8-20 శివసుబ్రహ్మణ్య పిళ్ళై: గానం. మ॥ 1-30 తిరువెల్లూరు వి. పార్థసారథి: వయోలిన్. 2-30 వి. వి. సుబ్రమణ్యం: గానం. సా॥ 8-45 డాక్టరు ఎస్. ఎస్. జానకి—ఆంగ్ల ప్రసంగం. 9-15 నేదునూరి కృష్ణమూర్తి: గానం.

మద్రాసు — బి

సా॥ 6-00 పాశ్చాత్య సంగీతం. 9-30 "పేపంకోపం"—నాటిక. రచన: ఎస్. డి. లాల్. 10.00 పాశ్చాత్య సంగీతం.

కుష్ఠురోగులకు మంచివార్త

కాయకల్ప చికిత్సవల్ల కుష్ఠువ్యాధి ప్రథమదశలో వుంటే, మూడు మాసములోను — వుంట్లు పడిన మరుగు మాసములలోను మరుగు లేకుండా పోవును. నెలరోజులకు సంతృప్తికరమగు గుణములగును. చికిత్స పూర్తి అయిన తదుపరి ఇష్టము వచ్చినపోట పరీక్ష చేయించుకొనవచ్చును. ఈ వైద్యమునకు నెలకు రెండు రూపాయలు ఖర్చగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రెండు రూపాయలు M. O. పంపవలయును.

ఇట్లు,

వివేకానంద

కార్యదర్శి,

శ్రీ యోగాశ్రమమ్

పెదవాల్తేరు P. O

విశాఖపట్టనము - 3

ప్రణాళికా వ్యవస్థలో తీవ్రమైన మార్పులు

—అణుశక్తి కమిషన్ చైర్మన్ సూచన

బొంబాయి, నవంబరు 1— దేశప్రణాళికా వ్యవస్థలోను, స్వరూపంలోను, నిర్వహణం విషయంలోను తీవ్రమైన మార్పులు తీసుకురావాలని అణుశక్తి కమిషన్ చైర్మన్ హెచ్. ఎన్. సేఠ్నా మొన్న కోరారు. ప్రణాళిక అస్థిరంగాను, ప్రస్తుత పరిస్థితులకు తగినట్టుగా వుండేందుకు హామీగా అవుతుందే మార్గమని ఆయన అన్నారు.

"భవిష్యత్తులో అనుసరించవలసిన వైఖరి" అన్న అంశంపై డాక్టరు హోమీ భాభా ప్రథమ స్మారకోపన్యాసం యిస్తూ ఆయన ఈవిషయం చెప్పారు. ఇంజనీర్స్ ఇండియా సంస్థ ఈ స్మారకోపన్యాసం ఏర్పాటు చేసింది. మన ప్రణాళికా యంత్రాంగం పాదనలు కల్పించలేపని డాక్టర్ సేఠ్నా ప్రసంగంలో బహుశా అత్యంత ఆధునిక సైప్పారు.

మనకు సైన్సైనప్పటికీ, భవిష్యత్తులో మన ప్రణాళికా వైఖరి సరిగా లేదని డాక్టరు సేఠ్నా అన్నారు.

మన రాజకీయ సంస్థలు ప్రజాస్వామికంగా వున్నప్పటికీ మన ప్రణాళికరచన విధానం ప్రజాస్వామికంగా లేదు. వివిధ రంగాల లక్ష్యాలను ప్రధానంగా కేంద్రం నిర్ణయించడం జరుగుతున్నవని, అందువల్ల ప్రణాళిక లక్ష్యాల సాధనలో ప్రజలు తక్కువగా పాల్గొంటున్నారని ఆయన చెప్పారు.

ఎంతో శాస్త్రీయంగా రూపొందించినప్పటికీ మన ప్రణాళికలు, భవిష్యత్తులో నిర్ణయించుకునే రాజకీయ విధానాలకు అనుగుణమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు కల్పించలేవని డాక్టర్ సేఠ్నా ప్రసంగంలో బహుశా అత్యంత ఆధునిక సైప్పారు.

అగ్నేయ రైల్వే

విజయనగరంలో సైకిల్ స్టాండు కంట్రాక్టు

పబ్లిక్‌యొక్క సౌకర్యము మరియు మోటారుసైకిళ్లు రైల్వే ఆవరణలో సురక్షితంగా ఉంచేందుకుగాను విజయనగరం రైల్వేస్టేషన్‌లో సైకిల్ స్టాండుయొక్క లైసెన్సు కొరకు వేలంవేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కంట్రాక్టు అమలులోనికి వచ్చిన తేదీ నుంచి మూడు సంవత్సరముల కాలము లైసెన్సు వుండును. వివరములతో సహా టెండరు ఫారము (మార్చుకొనుటకు వీలు లేనిది) లను వెల ఒకటికి రు. 2/- (వాపసు ఇవ్వబడనిది) చెల్లించి దిగువ కార్యాలయము నుండి పొందవచ్చును. ఎస్టిమేటుగా రు. 100/- లు ఎఫ్. ఎ. & సి. ఎ. ఒ., ఎస్. ఇ. రైల్వే, కలకత్తా వారిపేర స్టేట్‌బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని టెండరుతో జతపరచి పంపాలి.

టెండర్లు 19-11-75 తేదీ 14-00 గంటలవరకు తీసుకోబడును. ఆ తేదీ తర్వాత చేరిన టెండర్లు తీసుకోబడవు. పరిశీలించబడవు. టెండరు తెరిచి అదే రోజు 14-00 గంటలు పూర్తిఅయిన వెంటనే తెరువబడును.

టెండర్లు సీలువేసిన కవర్లలో రిజిస్టర్డ్ పోస్టు లేక అర్జెంటుగా డ్యూ క్రింద డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, ఎస్. ఇ. రైల్వే వారికి పంపబడవచ్చును. అయితే సైన పేర్కొనబడిన తేదీ గంటలోపుగాని క్రింది వారికి చేరాలి. ఏ కారణముచూపకుండానే ఏ టెండరునైనా తిరస్కరించు అధికారము రైల్వే కలిగి వున్నది.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్,

వాల్తేరు.

బొడ్డపాడు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా బొడ్డపాడు గ్రామ పంచాయతీ ఈ క్రింద తెలిపిన పనులకు సీల్డు టెండరులను; ఈ క్రింద తెల్పిన 12"x9" డయామీటరుగల పైపులను; కాలవులను నష్టపరచే చేయుటకు సీల్డు టెండర్లనూ: ది. 14-11-1975వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారిచే గాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని, సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండరు తెరువబడును. సదరు సీల్డు టెండర్లు సరియైన పైమేలోపల రాని టెండర్లు అంగీకరించబడవు. టెండరు పట్టుకొనబడినవారు నూటికి రు. 5.00 లు టెండరు ధరావతు సొమ్ము చెల్లించి టెండరు పట్టుకొనవలయును. టెండరు ధరావతు చెల్లించనివారి టెండరు అంగీకరించబడదు. ఇతర వివరములు పంచాయతీ కార్యాలయము పని దినములందు తెలుసుకొనవలయును.

పంచాయతీపేరు	పనుల వివరం	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు
1. బొడ్డపాడుగ్రామ పంచాయతీ	ఇంపూపుమెంట్సుటుది ఎగ్జిస్టింగ్ డిస్ట్రిబ్యూషన్ పిప్టమ్ ఆఫ్ ఆర్.డబ్ల్యు. ఎస్ స్కీమువిత్ బొడ్డపాడు 1" డయా మీటరు గల సిమ్మెంటు పైపులు	రు. 5000/- (అయిదువేల రూపాయల మాత్రం) 12	రు. 250/-
	1" కాలవు	12	
	9" డయా మీటరు గల సిమ్మెంటు పైపులు	12	
	9" డయా మీటరు కాలవు (సిమ్మెంటు)	12	

నార్ల కుటుంబరావు,

సర్పంచ్

గ్రామ పంచాయతీ, బొడ్డపాడు.

ది. 31-10-75

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.

నిర్యాణము

పూజ్యురాలు

శ్రీమతి బొప్పన సుబ్బమ్మ

గారు ది. 24-10-75 న స్వర్గస్థులైనారు. ది. 7-11-75 శుక్రవారం కోలవెన్నులో శ్రీ కంచర్ల నారాయణరావుగారి గృహమున పెద్దకర్మ జరుపబడును. ఇట్లు,

బొప్పన కృష్ణమూర్తి

(దత్తత కుమారుడు)

కోవెలమూడి భాస్కరరావు

(మనుమడు)

జనిసం: 1872

మరణం: 1975

కంచర్ల నారాయణరావు
గోపాలకృష్ణయ్య
మాధవరావు
మధుసూదనరావు
రాఘవేంద్రరావు
రాంబాబు

మరి మనుమడా

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

సంపూర్ణ రామాయణము

లక్ష్మీమన్ కలర్

దర్శకుడు: బాపు సంగీతం: కె. వి. మహాదేవన్ బాలూ గానం: కె. వి. ప్రసాద్ నిర్మాత: నిడుమర్తి పద్మావతి

లక్ష్మీ ఫిలింస్